


- బెల్ట్ షాపులకు రెండు, మద్యం బాబులకు ఒకటి
- ప్రారంభించిన రోజే అధిక ధరలకు విక్రయం

2లో


## మొదటి రోజే ఒకటయ్యారు.. అధికారులే సిండికేట్ చేశారట..!

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 2 డిసెంబర్ 2025 16 పేజీలు

# కాంగ్రెస్‌లో రెబల్స్ బెడద..!

రేగొండ, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టానికి శనివారం తోనే స్థిరపడింది. సోమవారం నుండి బుజ్జగింపులకు ఏరా మొదలైంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరగాల్సి ఉన్నప్పటికీ పార్టీల ప్రభావం కచ్చితంగా కనిపిస్తుంది. భూపాలపల్లి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ నాయకులు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని గ్రామాల్లో గెలుపొందాలని ఇప్పటికే కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఉత్సాహాన్ని నింపారు. ప్రతి గ్రామంలో ఒక్కరే కాంగ్రెస్ నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని, మిగతా ఆశావాహులు వారిని గెలిపించుకొని రావాలని ఆదేశాలు జారీ చేశారు. మాట వినకపోతే వారికి తగిన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు.

- టికెట్ రాని ఆశావాహులు బిఆర్ఎస్ వైపు చూపు.. - బుజ్జగింపులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.. - బిఆర్ఎస్‌లో కూడా సేం స్టైల్‌నే..



## అభివృద్ధిపై స్పందించని కౌన్సిల్ సమావేశం ఎందుకు..?



2లో

సమావేశం వద్ద పోలీసుల అత్యుత్సాహం మంచిది కాదు..

ప్రజా సమస్యలపై కార్పొరేషన్ అధికారులు స్పదించడం లేదు

మాజి మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



## మేడారం జాతర అదిరిపోవాలి

సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని సూచన.. పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని హెచ్చరిక.. గద్దెల ప్రాంగణం గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు : సీఎం రేవంత్ రెడ్డి

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.మహా కుంభమేళాను తలపించే మేడారం మహా జాతర నిర్వహణకు ఇంకా 57 రోజులే సమయం ఉంది.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల మహా జాతర నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.. ధర్మసాగర్‌లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోళ్ల మరింత వేగవంతం కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.



8లో



## నకిలీ ఏసిబి అధికారి ముఠా అరెస్ట్

వరంగల్ క్రైం ప్రభాతవార్త : ఏసిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడితో పాటు మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసారు. నిందితుల నుండి ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను 45, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రంకు చెందిన జె. ఆర్ నవీన్, యశ్వంతపూర్, బెంగుళూర్ కర్ణాటక కు చెందిన మంగళ రవీందర్, ఎన్.ప్రసన్నలుగా గుర్తించారు.

2లో

# మేడారం జాతర అదిరిపోవాలి సీఎం రేవంత్ రెడ్డి

### సమ్మక్క,సారలమ్మ గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని సూచన.. పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని హెచ్చరిక

### గద్దెల ప్రాంగణం గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మహా కుంభమేళాను తలపించే మేడారం మహా జాతర నిర్వహణకు ఇంకా 57 రోజులే సమయం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల మహా జాతర నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. మేడారం మహా జాతర 2026, జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది. ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా జాతరకు కోటి మందికి పైగా భక్తులు తరలి రానున్న క్రమంలోనే చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదపాయాలపై ఇవాళ జూబ్లీహిల్స్‌లో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి కొండా సురేఖ, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రోడ్లు, విద్యుద్దీకరణ, తాగునీరు, భక్తుల సౌకర్యాలు, గద్దెల చుట్టూ అభివృద్ధి పనులపై అధికారులు సీఎంకు వివరణాత్మక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు అధికారులకు అనేక కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజుల గద్దెల వద్ద ఉన్న చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించవద్దని సీఎం ఆదేశాలు జారీ చేశారు. "ఈ చెట్లు గిరిజనుల ఆరాధ్య దైవాలతో ముడిపడి ఉన్నవని, ఇవి జాతర సాంప్రదాయ గౌరవానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. అటువంటివాటిని కత్తిరించడం లేదా తొలగించడం అంటే గిరిజన సంస్కృతిని అవమానించినట్లే." అని సీఎం హెచ్చరించారు. అందుకోసం నిర్మాణ పనులలో చెట్లకు హాని కలగకుండా జాగ్రత్తగా అభివృద్ధి పనులను చేపట్టాలని, అవసరమైతే డిజైన్‌లను సవరించాలని సూచించారు. కాగా, నిర్మాణ పనుల నాణ్యతపై రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగకూడదని, నాణ్యతలో రాజీ పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. గతంలో కొన్ని ప్రాజెక్టుల్లో నాణ్యత లోపాలు, ఆలస్యం జరిగిన నేపథ్యంలో ఈసారి ఎటువంటి విమర్శలకు తావు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రతి దశలోనూ మూడు స్థాయిల్లో నాణ్యత తనిఖీలు జరపాలని, థర్డ్ పార్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలని సూచించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, అక్కడే నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమ్మక్క సారాలమ్మ గద్దెల ప్రాంగణం గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రధాన ఆలయం చుట్టూ పచ్చదనం అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# కాంగ్రెస్‌లో రెబల్స్ బెడద..!

### -టికెట్ రాని ఆశావాహులు బిఆర్ఎస్ వైపు చూపు..

### -బుజ్జగింపులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు..

### -బిఆర్ఎస్‌లో కూడా సేం స్టైల్‌నే..

**రేగొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త** గ్రామపంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో నామినేషన్‌ల ఘట్టానికి శనివారం తోనే స్థిరపడింది. సోమవారం నుండి బుజ్జగింపులకు ఏరా మొదలైంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరగాల్సి ఉన్నప్పటికీ పార్టీల ప్రభావం కచ్చితంగా కనిపిస్తుంది. భూపాలపల్లి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ నాయకులు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని గ్రామాల్లో గెలుపొందాలని ఇప్పటికే కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఉత్సాహాన్ని నింపారు. ప్రతి గ్రామంలో ఒక్కరే కాంగ్రెస్ నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని, మిగతా ఆశవాహులు వారిని గెలిపించుకొని రావాలని ఆదేశాలు జారీ చేశారు. మాట వినకపోతే వారికి తగిన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు. అయినప్పటికీ మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ లో రెబెల్స్ ప్రభావం ఎక్కువగానే ఉంది. టిఆర్ఎస్ లో అక్కడక్కడ రెబల్స్ నామినేషన్లు దాఖలు చేశారు. ఒకే పార్టీ నుంచి ఒకరి కన్నా ఎక్కువ అభ్యర్థులు నామినేషన్లు వేసిన చోట పార్టీ అధినేతలు రంగంలోకి దిగి బుజ్జగింపులకు పాల్పడుతున్నారని సమాచారం. మాట వినకపోతే తమ వంతు సహకారం అందదని భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇప్పటికే ఎమ్మెల్యే తో పాటు పలువురు జిల్లా స్థాయి నాయకులు బహిరంగంగానే హెచ్చరించారు. అయినా కాంగ్రెస్లో రెబల్స్ బెడద తప్పేలా కనిపించడం లేదని సమాచారం. ఇప్పటికే మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో తనకు టిక్కెట్ ఇవ్వలేదని బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన ఓ నేత మళ్లీ తిరిగి బీఆర్ఎస్ లోకి జంప్ అయ్యారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో తప్పనిసరిగా నేను పోటీలో ఉంటానని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి చల్లగురువుల సుదర్శన్ బహిరంగంగానే చెప్తున్నారు. రేగొండ మండల కేంద్రంలో నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్ వేయడం అధిష్టానికి తలనొప్పిగా మారిందని సమాచారం. మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఒక అభ్యర్థికి ఒక మండల స్థాయి నాయకుడు నామినేషన్ వేయమని, ఇంకో అభ్యర్థికి జిల్లా స్థాయి నాయకుడు నామినేషన్ వేయమని నీకే టికెట్ వస్తుందని చెప్పినట్లు విశ్వాసనీయ సమాచారం. దీంతో వాళ్ళిద్దరి మధ్య వార్ నడుస్తుందని, ఇద్దరూ కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులే కావడంతో జిల్లా స్థాయి నాయకులు కొందరు బుజ్జగింపులకు దిగినట్లు తెలుస్తుంది. ఇలాగే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఒకరే కాకుండా ఒకే గ్రామంలో ఇద్దరి నుండి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేసి నేనంటే నేను పోటీలో ఉంటానని ఇప్పటికే ప్రచారాలు కూడా మొదలుపెట్టారు. అలాగే టిఆర్ఎస్ లో సైతం అక్కడక్కడ ఒకే స్థానానికి ఇద్దరేసి అభ్యర్థులు పోటీపడుతున్నారు. మండలంలోని కనిపర్తి గ్రామంలో టిఆర్ఎస్ కు చెందిన ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలుస్తుంది. అయితే ఒకే పార్టీలో ఉన్న పోటీదారుల నామినేషన్లను ఉపసంహరించుకునేలా పార్టీ నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తదుపరి రాజకీయ అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. మరికొన్నిచోట్ల స్థానిక నాయకులు వివిధ రకాల ఆశలు చూపుతున్నట్లు సమాచారం. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉన్నందున రెబల్స్ను పోటి నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయని ప్రధాన అభ్యర్థులు ఆశపడుతున్నారు. కొన్నిచోట్ల అభ్యర్థులను బుజ్జగించి ఏకగ్రీవం చేసుకునేందుకు గ్రామంలో ఉన్న పెద్ద మనుషులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే రేగొండ మండలం లోని పెద్దంపల్లి గ్రామంలో, గోరికొత్తపల్లి మండలం బాలయ్య పల్లి లో ఏకగ్రీవం అయినట్లే అయి చేజారిపోయాయని ఆశావాహులు, అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రెబల్స్‌ను బుజ్జగించడంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు బిజీ అయ్యారని సమాచారం.

# మొదటి రోజే ఒకటయ్యారు.. అధికారులే సిండికేట్ చేశారట...!

### -బెల్ట్ షాపులకు రెండు, మద్యం బాబులకు ఒకటి

### -ప్రారంభించిన రోజే అధిక ధరలకు విక్రయం..

**రేగొండ, ప్రభాతవార్త :** ఇటీవల వైన్ షాపులను దక్కించుకున్న వ్యాపారులు మొదటి రోజే ఒకటైపోయారు. షాపులు ప్రారంభం కాకముందే అధికారులే వ్యాపారులను సిండికేట్‌గా చేశారు అని సమాచారం. రేగొండ మండలంలో ప్రభుత్వం మూడు వైన్ షాపులను కేటాయించింది. ఈ వైన్ షాపులకు గాను గత నెలలో తెలంగాణ ప్రభుత్వం లక్కీ లాటరీల ద్వారా షాపులను కేటాయించింది. లక్కీ లాటరీలో షాపులను దక్కించుకున్న యజమానులు మండలకేంద్రంలో సోమవారం షాపులను ప్రారంభించారు. కాగా మద్యం షాపులను దక్కించుకున్న వ్యాపారులు సిండికేట్‌గా మారి రెండు షాపులను బెల్ట్ షాపులకు రిటైల్‌గా అమ్మేందుకు కేటాయించారు. ఒక్క షాపులో మాత్రమే హోల్సేల్‌గా మద్యం బాబులకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. జిల్లాకు సంబంధించిన కొంతమంది ఎక్సైజ్ అధికారులు షాపుల యజమానులను పిలుచుకొని సిండికేట్‌గా మారాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. మీరు ఒక్కటై సిండికేట్‌గా మారితేనే మీకు లాభాలు వస్తాయని, అధికారులే వారిని కలిపినట్లు తెలిసింది. ప్రభుత్వం కేటాయించిన ప్రతి షాపులో హోల్‌సేల్‌గా మద్యం బాబులకు మద్యాన్ని విక్రయించాల్సి ఉండగా, ఇచట బెల్టు షాపులకు మాత్రమే అమ్ముతామని వైన్ షాపుల యజమానులు ఓపెన్ గానే చెప్తున్నారు. అధిక లాభాలు గడించేందుకు వైన్ షాపుల యజమానులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులకు ఒక్కో క్వార్టర్ పైన 20 రూపాయలు, ఫుల్ బాటిల్ పైన 80 రూపాయలు, ఒక్క బీరుపైన 20 రూపాయల చొప్పున అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పొద్దంతా పనిచేసిన రైతులు, రైతు కూలీలు సాయంత్రం మండల కేంద్రానికి రాలేక గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యాన్ని విక్రయించి జేబులు గుల్లా చేసుకుంటున్నారు. గతంలో కూడా అధికారులకు మద్యం బాబులు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం షాపుల యజమానులకే ఎక్సైజ్ అధికారుల అండదండలు మెండుగా ఉంటున్నాయని మద్యం బాబులు వాపోతున్నారు. ఇప్పటికైనా మండలకేంద్రంలో ప్రభుత్వం కేటాయించిన మూడు మద్యం షాపుల్లో హోల్‌సేల్‌గా మద్యాన్ని విక్రయించాలని, సిట్టింగులు ఏర్పాటు చేయాలని మద్యం బాబులు కోరుతున్నారు.




# నకిలీ ఏసిబి అధికారి ముఠా అరెస్ట్

**వరంగల్ క్రైం డిసెంబర్ 1 ప్రభాతవార్త :** ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ మరో ముగ్గురు పరారీలో వున్నారు. ఈ అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డి.ఎస్పీనంటూ ఫోన్ చేసి "మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుండి బయటపడాలంటే డబ్బులు ఇవాల్సి వుంటుందిని బెదింపులకు పాల్పడి సులభంగా డబ్బు సంపాదించాలకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీనంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను మరియు అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడు 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో శ్రీకారం చుట్టాడు. ఆ తర్వాత నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయ్యాడు. సుమారు 50 కేసుల్లో నిందితుడుని పోలీసుల విచారణలో తెలిందని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవిత, వరంగల్ ఎసిపి ఎన్.శుబం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్, ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్, ఇతర సిబ్బందిని అభినందించారు.

### అభివృద్ధి పై స్పందించని

# కౌన్సిల్ సమావేశం ఎందుకు

### సమావేశం వద్ద పోలీసుల అత్యుత్సాహం మంచిది కాదు

### ప్రజా సమస్యలపై కార్పొరేషన్ అధికారులు స్పదించడం లేదు

### మాజి మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

వరంగల్ సిటి డిసెంబర్1 ప్రభాతవార్త గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు ముందస్తు చర్యల్లో భాగంగా కౌన్సిల్ హాల్ దగ్గర బారీ భద్రతతో కూడిన పోలీస్ బందోబస్తును ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ హాల్ కు చేరుకోవడానికి వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేరుకోగానే పోలీసులు అతని వద్దకు చేరుకుని కారు లోనికి అనుమతి లేదంటు తెలుపడంతో అసహానానికి లోనై పోలిసులపై మండి పడ్డారు. తనిఖీల పేరుతో మమ్మల్ని బందిపోటు దొంగల చూడడం పోలీసులకు ఇంత అత్యుత్సాహం మంచిది కాదని, నక్సలైట్ ఉన్న సమయంలో ఇంత బందోబస్తు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ హాల్ లో నేతల నడుమ సయోధ్య కుదరక ఆదిలోనే రసాభాసగా సాగుతున్న తరుణంలో కమిషనర్, మేయర్ పై ఎమ్మెల్సీ సారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నగర అభివృద్ధికి, ప్రజల సమస్యలపై కూడా అధికారులు దాటి వేసే ధోరణి తో వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రజా సమస్యలపై ఏ ఒక్క గ్రేటర్ వరంగల్ ప్రభుత్వ అధికారి స్పందించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ ఉందని, అభివృద్ధిపై స్పందించని కౌన్సిల్ సమావేశం ఎందుకంటూ అసహనం వ్యక్తం చేసారు. 1982 నుండి రాజకీయంలో కౌన్సిలర్ గా, మంత్రిగా పని చేసిన అనుభవం ఉందని ఇదేనా మీరు చేస్తున్న అభివృద్ధి అంటూ ఎజెండా పేపర్లు చించి వేశారు. కౌన్సిల్ సమావేశం అనంతరం మీడియా సమావేశానికి రాకుండా దాటి వేస్తూ వెళ్లి పోవడం కొసమెరుపు.



## సర్పంచ్ అభ్యర్థిగా ఎర్రోళ్ల విజయసోములు నామినేషన్

***బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్ర రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025 రెండో విడత ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 14న నిర్వహించే ఎన్నికలకు




బచ్చన్నపేట మండలం పడమటికేశ్వపూర్ కేంద్రంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ మొదలైంది. అనేక సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండే ఎర్రోళ్ల విజయాసోములు పడమటికేశ్వపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేశారు. గ్రామంలో అనేక స్వచ్ఛంద సేవలతో ముఖ్యంగా ప్రజల మనసులో ముందున్నారు. విజయం సాధించి గ్రామానికి సర్పంచిగా సేవలు అందించి గ్రామ అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా, పడమటికేశ్వపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన జీవితాశయంగా ఎర్రోళ్ల విజయ పేర్కొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి..

***తరిగొప్పుల, డిసెంబరు1 ప్రభాతవార్త :***

అందుబాటులో ఉండి అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్



అభ్యర్థిగా తాళ్లపల్లి రాజేశ్వర్ నామినేషన్ వేసేందుకు ఆయన ముందున్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నాటినుండి నేటి వరకు ప్రజల సేవతో తాళ్లపల్లి రాజేశ్వర్ అందరి మన్ననలు పొందిన వ్యక్తి అన్నారు. అటువంటి వ్యక్తిని స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అండదండలతో అబ్దుల్ నాగారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిబంధనలు సూచనల సర్కులర్ విడుదల

***ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 ప్రభాతవార్త :***

విద్యార్థులు, పరిశోధనా విద్యార్థులకు క్యాంపస్ ప్రవర్తన, హాస్టల్ నిబంధనలపై సూచనలు చేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సర్కులర్ విడుదల చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్, హాస్టల్ ప్రాంగణాలలో నియమాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కొన్ని కార్యకలాపాలను గమనించిన నేపథ్యంలో, విద్యార్థులు, పరిశోధనా విద్యార్థులందరికీ సూచనలు జారీ చేసారు. వీటిలో ముఖ్యంగా అకాడమిక్ బ్లాక్‌లు, కారిడార్‌లు, ఇతర మార్గాలు లేదా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఏ భాగంలోనైనా పుట్టినరోజు వేడుకలు లేదా ఇతర వ్యక్తిగత కార్యక్రమాల నిర్వహణ నిషేధం చేశారు. విద్యార్థులు ఫుట్‌పాత్‌లు, బహిరంగ ప్రదేశాలు, ముఖ్యంగా క్యాంపస్ గేట్ల సమీపంలో రాత్రి 9గంటల తర్వాత గుమిగూడడం, కూర్చోవడం లేదా తిరగడం పూర్తిగా నిషేధించబడింది. హాస్టల్‌కి నమోదుకాని విద్యార్థులు ఈ సర్క్యులర్ జారీ తేదీ నుండి ఒకవారం లోపు హాస్టల్‌ను తప్పనిసరిగా ఖాళీ చేయాలి. అనధికారిక బసను తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. హాస్టల్ గదుల్లో లేదా ప్రాంగణంలో అనధికారిక వ్యక్తులను బస చేయడానికి అనుమతించే లేదా సహకరించే హాస్టల్ బోర్డర్లు విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం కఠినమైన క్రమశిక్షణా చర్యలకు లోనవుతారు. ఇది హాస్టల్ నిబంధనల స్పష్టమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. హాస్టల్ బోర్డర్లు ఎప్పటికప్పుడు ధృవీకరణ కోసం తమ ఐడీ కార్డులను కలిగి ఉండాలి. ఈ సూచనలను అన్ని విద్యార్థులు తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే విశ్వవిద్యాలయం గంభీరంగా పరిగణించి కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుంది అని, క్యాంపస్‌లో శాంతి, భద్రత, క్రమశిక్షణను కాపాడేందుకు ఈ సర్క్యులర్ జారీ చేయబడిందని ఆయన తెలిపారు.

## రెండో విడత నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

**- సర్పంచ్ స్థానాలకు 37 వార్డుసభ్యులుగా 49మంది**

***నర్మెట, డిసెంబరు 1 ప్రభాతవార్త :***

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండోవిడత లోభాగంగా



నామినేషన్ల పర్వం ఆదివారం మొదలు కాగా, 17గ్రామపంచాయతీల పరిధిలో 17సర్పంచ్‌స్థానాలు, 148వార్డుసభ్యులకు గాను నామినేషన్ పత్రాల స్వీకరణకు మండలంలో నాలుగు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా నర్మెట మండలంలోని వెల్దండ, మచ్చుపహాడ్, హన్మంతాపూర్‌లో సర్పంచ్ స్థానాలకు సోమవారం 37 నామినేషన్లు దాఖలు చేయగా, 49మంది వార్డుసభ్యులకు నామినేషన్లు వేశారన్నారు. ఈసందర్భంగా రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## లారీ డ్రైవర్‌పై కేసు నమోదు..

***మహదేవపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త***

యాదాద్రి జిల్లా మల్లాపురం గ్రామానికి చెందిన మల్యాపురం రాజు అనే లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు మహదేవపూర్ పోలీసులు సోమవారం తెలిపారు. డ్రైవర్ రాజు అతివేగంగా, అజాగ్రత్తగా హైస్పీడ్‌తో లారీని నడపడం మూలంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఒకేరోజు భార్యాభర్తలు మృతి..

***రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :***

ఒకే రోజు భార్యాభర్తలు మృతిచెందిన సంఘటన రఘునాథపల్లి మండలంలోని మండెలగూడెంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన బత్తిని ఎల్లమ్మ(54) గత 13సంవత్సరాల క్రితం ప్రమాదంలో గాయపడి అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైంది. దీంతో భర్త బత్తిని సత్తయ్య భార్య ఆలానా పాలన చూసుకుంటు సేవలు చేసేవాడు. ఇదే క్రమంలో సోమవారం ఉదయం ఎల్లమ్మ మృతి చెందడంతో మనస్తాపం చెందిన భర్త నాలుగు గంటల వ్యవధిలోనే మృతి చెందాడు. ఒకే రోజు భార్యాభర్తలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ భార్యాభర్తలు అన్యోన్యంగా ఉంటు కష్టకాలంలో కూడా ఒక్కరినొకరు తోడుగా ఉంటు ఒకేరోజు మృతిచెందడం బాధాకరమన్నారు.



## గుడుంబా తయారు చేస్తే ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తాం..

**-మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ మాస్ వార్నింగ్**

**-రెడ్డిపల్లిలో గుడుంబా స్థావరాలపై దాడులు..**

**-252లీటర్ల గుడుంబా స్వాధీనం..12మందిపై కేసు నమోదు...**

**-జీపి ఎన్నికల నేపథ్యంలో రెడ్డిపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**-స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలి..**

**-మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్**

***మహాముత్తారం, డిసెంబర్ 1, ప్రభాతవార్త***

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామంలో పెద్ద మొత్తంలో గ్రామానికి చెందిన వ్యక్తులు గుడుంబా తయారు చేసి చుట్టు పక్కల గ్రామాలకు సరఫరా చేస్తున్నారనే సమాచారంతో మహాముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో రెడ్డిపల్లి గ్రామంలో సోదాలు నిర్వహించారు. సుమారు 251 లీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకుని 5500 లీటర్ల వైట్ షుగర్ వాష్‌ను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 12 మంది వ్యక్తుల పైన కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గుడుంబా అమ్మకమును వ్యాపారంగా మార్చుకున్న వ్యక్తులను గుర్తించి వారిని చట్టపరంగా శిక్షి ంచడమే కాకుండా, ప్రభుత్వపరంగా వారికి లభించే పథకాలను రద్దు గురించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారిని మరల గుడుంబా తయారీ వైపు వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే విధంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై తెలిపారు. రెడ్డిపల్లి గ్రామంలో తన సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్‌లో ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలక్షన్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు ఓటర్లకు భరోసాగా నిలుస్తారని వారికి వివరించారు.



## ఎయిడ్స్ వ్యాధి నివారణే లక్ష్యం

***నర్మెట, డిసెంబరు1 ప్రభాతవార్త :***

ఎయిడ్స్ వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రతీఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సరైన అవగాహన కల్పిస్తే వ్యాధి నిర్మూలన సాధ్యమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జిల్లా కన్వీనర్ డాక్టర్ జానీనాయక్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక మోడల్ స్కూల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పకుమారితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతీవ్యక్తి ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను అవలంబించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ర్యాలీ అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్‌బాబు, రమణి, రోజా, కిరణ్, శాంతి, నర్సిరెడ్డి, సత్యకుమారి, గాయత్రి, వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# అసలైన బీసీలకే టికెట్లు ఇచ్చి రాజకీయ పార్టీలు చిత్తశుద్ధి చాటుకోవాలి

**-తప్పుడు "గాండ్ల" కుల ధృవీకరణ పత్రాలను వెంటనే రద్దు చేయాలి..**

**-కాళేశ్వరంలో బీసీ సంఘాల నాయకుల ధ్వజం**

మహదేవపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో రెడ్డి కులస్తులకు ఉన్న గాండ్ల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను రద్దు చేయాలని జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి, జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం గ్రామ అధ్యక్షులు అడప సమ్మయ్య, నాగుల సంతోష్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వ్డ్ స్థానాల్లో అసలైన బీసీలకే టికెట్లు ఇచ్చి రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలని పిలుపు నిచ్చారు. కాటారం సబ్ డివిజన్‌లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి గాండ్ల కులస్తులు గాండ్ల కులం పేరుమీద తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొంది, పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని, తప్పుడు కుల దృవీకరణ పత్రాలు పొందినట్లు తహాశీల్దార్ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించిన అట్టి సర్టిఫికెట్లు రద్దు చేయడంలో ఆలస్యం ఏంటో అర్థం కావడం లేదని, రాజకీయ నాయకుల ఒత్తిడితో చేస్తలేరా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 42% రిజర్వేషన్ డిక్లరేషన్ కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, 4% శాతం కాదుగా, ఉన్న 23 శాతం కూడా తీసేసి వాటిని 17 శాతానికి తగ్గించి తీసుకు వచ్చారన్నారు. వీటిలో కూడా కొంతమంది రెడ్డి కులవర్గానికి చెందిన వారు, దొంగ బీసీ సర్టిఫికెట్లు పుట్టించుకొని మేమే బీసీలం అంటూ, అసలైన బీసీ కులవర్గాలను అనగా తొక్కుతున్నారన్నారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో సర్పంచ్ బీసీ రిజర్వేషన్ రాగ, రెడ్డి కులానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, వారు వారి భర్త ఈ ఇద్దరు బీసీ గాండ్ల అని ఒక్క తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో పదవులలో ఉన్నప్పుడు డబ్బు సంపాదించానని విర్రవీగుతూ ఓటర్లకు అధిక డబ్బుల ఆశ చూపుతూ పదవి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఈ ప్రాంత మంత్రి తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా చెప్పుకునే శ్రీధర్‌బాబు, మీరు ఇచ్చిన డిక్లరేషన్ పక్కనపెట్టి బీసీలకు మీ పార్టీ పరంగా 42% కల్పిస్తామని చెప్పినప్పటికీ, ఇలా రెడ్డి కులానికి చెందిన వారు అక్రమంగా బీసీ సర్టిఫికెట్లు తీసుకొని, బీసీలను రాజకీయంగా ఎదుగుకుండా అణగతొక్కుతున్నారని ఆరోపించారు. ఇదేనా ప్రభుత్వం తీరు బీసీలకు ఇచ్చే రిజర్వేషన్, అయ్యా మీరు ప్రభుత్వ పరంగా రిజర్వేషన్ ఇయ్యలేదని, పార్టీ పరంగా ఇయ్యలేదని, వచ్చినాటిని కూడా రెడ్డి కులానికి చెందిన నాయకులు దోచుకుంటుంటే మీ దృష్టికి తీసుకువచ్చిన కూడా, మీరు చూస్తూ ఊరుకోవడం ఏంటి..? ఇలా బీసీలకు అన్యాయం జరుగుతుంటే మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. పలుమార్లు కలెక్టర్‌కు, ఆర్డీఓలకు, ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంపై మీ వైఖరిని చెప్పాలని ప్రశ్నిస్తున్నామన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మీరు బీసీల పక్షపాతి అని మాకు తెలుసు, బీసీలకు అన్యాయం జరుగుతుంటే మీరు ఎందుకు మౌనంగా ఉంటున్నారో మీ మౌనం వెనుక ఆంతర్యం ఏంటో మాకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షాన ఉంటుందని నమ్మి అధికారాన్ని కట్టబెడితే, ఇలా దొంగలకు కొమ్ము కాస్తుందని అనుకోలేదన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు బీసీల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని, ఈ దొంగ సర్టిఫికెట్స్ రద్దుచేసి బీసీలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నామన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్ర బీసీలను ఏకం చేసి కాటారం సబ్ డివిజన్ నడి ఒడ్డున పెద్ద ఎత్తున ధర్నా చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. బీసీలకు అన్యాయం చేసిన ఏ పార్టీకి కూడా పుట్టగతి లేకుండా పోయాయని, మీకు ఇదే గతి పట్టకుండా ఉండాలంటే బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంపై రాష్ట్ర బీసీ సంఘాల నాయకులను అయినా మంత్రి పొన్నం ప్రభాకర్‌ని అలాగే సీనియర్ నాయకులు జుబీ హనుమంతరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, వీరితోపాటు విశారదన్ మహరాజ్ దళిత సంఘాల నాయకులైన మందకృష్ణ మాదిగని, మిగతా వివిధ కుల సంఘాల నాయకులను కలిసి ఈ సమస్యపై పోరాటం చేస్తామని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అయ్యా పుట్ట మధు బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తూ బహుజన రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేస్తానని ప్రగాఢ్భలు పలుకుతున్న మాజీ మంథని శాసనసభ్యుడు పుట్ట మధు, ఇదేనా నీ బహుజన వాదం, బీఆర్ఎస్ నాయకుల బీసీలను అనుగదొక్కుతుంటే చూస్తూ ఊరుకుంటున్నావని, మీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్ వారి భర్త ఇద్దరు బీసీ దొంగ సర్టిఫికెట్లు తీసుకొని, బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా, స్థానిక సంస్థల్లో కూడా బీసీలను అనుగదొక్కే ప్రయత్నం చేస్తుంటే నువ్వు ఎందుకు మౌనంగా ఉంటున్నావ్, బీసీ ముసుగు వేసుకొని ఇంకా ప్రజల్లో ఎందుకు తిరుగుతున్నావు నీకు బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే నీ నాయకుడిని వెంటనే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్, లేదంటే నీ పార్టీకి నీకు మంథనిలో ఇదే గతి పడుతుందని, బీసీలంతా మళ్ళీ గుణపాఠం చెప్పడం తప్పదన్నారు. ఈ విషయంపై టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలిసినీ బహుజన వాదం ముసుకును విప్పుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్ కె జానీ, గౌరవ సలహాదారు మెంగాని అశోక్, ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్, ఉప అధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, కార్యవర్గ సభ్యులు సల్పల శంకరయ్య, మొగిలి, శనిగరం శంకరయ్య, జక్కం మొగిలి, పసునూటి శ్రీనివాస్, గోర శ్రీకాంత్, బొల్లం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌ని కలిసిన కుమార్ యాదవ్

కాటారం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిరిశెట్టి సంకీర్త్‌ని కాటారం మండల కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూల బోకే అందజేసి ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న గౌరోజు సదానందం

**-అభినందించిన కాంగ్రెస్ నాయకులు చీమల రాజు**

కాటారం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



కాటారం మండలం గారెపల్లి వాస్తవ్యులు గౌరోజు సదానందం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా గారెపల్లికి చెందిన చీమల రాజు అభినందించినట్లు తెలిపారు.

## విజన్-2047 సర్వేలో భాగస్వామ్యం కావాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందిస్తోందని, ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంటరి తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం అయ్యేలా సిటిజన్ సర్వే చేపట్టారని తెలిపారు. అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, ప్రతీ శాఖ అధికారి, సిబ్బంది పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ సర్వేలో అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్, క్యూఆర్ కోడ్‌ను తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సర్క్యులర్ జారీ చేశారని తెలిపారు.




## నెల రోజుల పాటు జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాన్నారు. నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కావున జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఎయిడ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దుకుందాం

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-కాటారం పిహెచ్‌సీలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన**

కాటారం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఎయిడ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దుకుందామని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న జరుపుకునే రోజు మనిషి ఆరోగ్య చరిత్రలో అనేక జీవితాలను మార్చిన మహమ్మారిపై స్పందన ఏస్థాయిలో ఉందో గుర్తు చేస్తుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనికతో పాటు ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, స్టాఫ్‌నర్స్ కృపావరం, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, ఫార్మసిస్ట్ రసియా, ఎక్స్‌రే టెక్నీషియన్ మెర్సి, ప్రజలు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి దేవాలయంలో వైభవంగా పడిపూజ

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ వైభవంగా నిర్వహించారు. నర్సంపేట శ్రీ ధర్మశాస్త్త అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా సమక్షంలో నర్సంపేట పట్టణానికి చెందిన అన్నదమ్ములు మల్యాల శ్రీలత రాజు, సాగరిక ప్రవీణ్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆ కుటుంబ



సభ్యులు పడిపూజను చేపట్టగా దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేయగా భక్తులు ఎంతగానో తరించిపోయారు. మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి 18వ రోజుకు చేరుకున్న తరుణంలో అన్నదాతలుగా తుమ్మ రజిత రమేష్, సాయికిరణ్, బ్రాహ్మణపల్లి సునీత సుమన్, సింగరికొండ సుష్మ సతీష్ అభిరామ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దోమకుంట్ల నందయ్య గురుస్వామి, శ్రీరాం ఈశ్వరయ్య భూపతి లక్ష్మీ మ్మనారాయణ, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, అనంతుల రాంనారాయణ, బీరం నాగిరెడ్డి, గురుస్వాములు సంజీవ రావు, బొట్ల నాగరాజు, యాదగిరి, రాయసాబ్, అంకూస్ గౌడ్, ఆలయ గుమస్తా దేశి రాము అర్చకులు ఫ్రాన్స్, శివాంకిత్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో పోరెడ్డి

-గెలుపే లక్ష్యంగా ప్రచారం..

భూపాలపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ బలపరుస్తున్న పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి గట్టి పోటి ఇస్తున్నారు. 2012లో రాజకీయ ప్రవేశం చేసిన పూర్ణచంద్రారెడ్డి 2013లో కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటి అద్యక్షులుగా, 2014 నుండి 2019 వరకు గండ్ర యువసేన అద్యక్షులుగా పనిచేశారు. 2020లో బిఆర్ఎస్‌లో చేరి గణపురం మండల పీఏసిఎస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో బిఆర్ఎస్ తరపున పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, బిజేపి అభ్యర్థిగా మెడిపల్లి సతీష్, కాంగ్రేస్ పార్టీ తరపున వీరమళ్ల సంపత్‌రెడ్డి బరిలో నిలిచారు. కాగా గణపురం మండలంలో పట్టున్న నాయకునిగా చెలామని అవుతున్న పూర్ణచంద్రారెడ్డి తనదైన శైలిలో ప్రచారంలో ముందుకు దుసుకుపోతున్నారు. మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి విధేయుడిగా పేరు సంపాదించుకున్న పూర్ణచంద్రారెడ్డి సర్పంచ్ గెలుపు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు. ఇంటింటికి ప్రచారం ముమ్మరం చేశారు.

## తుఫాను బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

ఖానాపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మొంతా తుఫాను ప్రభావంతో నష్టపోయిన బాధిత రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. రైతు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని మేనిఫెస్టో చెప్పి కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసంచేసింది కాంగ్రెస్ పార్టీ యాసంగిలో రైతులు పండించిన సన్నవడ్లను కొనుగోలు చేసిన ప్రభుత్వం వడ్లను అమ్ముకున్నది కానీ రైతులకు మాత్రం బోనస్ చెల్లించలేదు. వర్షాకాలం కోతులు ప్రారంభమై కాంటాలవుతున్న కూడా ఇప్పటివరకు రైతులకు బోనస్ పైసలు అందలేదన్నారు. రైతులకు బోనస్ పైసలు చెల్లించిన తర్వాతనే నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. జుతుఫాన్ తో నష్టపోయిన రైతులకు అన్ని పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమలను అరికట్టాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ ఛైర్మెన్, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీపి, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టి నాయకులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పరిశీలించారు. మండలంలోని శివాజీ నగర్, మండల కేంద్రంలో సోమవారం నామినేషన్ల ప్రక్రియ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్లు వేసే ముందు సంతకాలు సరిగ్గా ఉన్నాయా లేదా పేర్లు సక్రమంగా రాసారా లేదా చూసుకోవాలి అన్నారు. క్రమ పద్ధతిలో నామినేషన్లను తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించే విధంగా చేయాలన్నారు. పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. రోజు ఎన్ని నామినేషన్లు దరఖాస్తులు ఇస్తున్నారు వివరాలు వ్రాసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ రాంరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో అరుంధతి, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఆర్వో జ్యోతిలక్షి మ్మ, ఏఆర్ఓ మహేష్, ఆర్ రాంబాబు, ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి, రజిని అశోక్ రెడ్డి, కవిత, వేణు ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.



## ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ డే వేడుకలు

అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి అఖిల

డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్

భూపాలపల్లి, డిసెంబర్ 01 ప్రభాతవార్త:



జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దా మని భూపాలపల్లి అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి శ్రీమతి జి అ ఖిల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జడ్జ్ అఖిల, డి ఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ జండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా ఎయిడ్స్, లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ సివిల్ జూనియర్ జడ్జి శ్రీమతి జి అఖిల మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ రోగులకు ఎఆర్టి మందులతో పాటు వారి జీవన విధానంలో మార్పు తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ సెంటర్లతో పాటు గ్రామాల్లో కూడా హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. గర్భిణీలకు అన్ని రకాల రక్త పరీక్షల ప్రొఫైల్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. త్వరలో భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఐసీటీసీ, ఏఆర్టి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె శ్రీదేవి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతంగా నిర్వహించడానికి ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మాత శిశు సంరక్షణ కోసం, గర్భిణి హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రసవాలు చేపడుతున్నామని వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. పులి రాజాకు ఎయిడ్స్ అనే నినాదం గతంలో ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్నామని, వ్యాధి నివారణకు విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు వివరించారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ కార్యక్రమాలతో పాటు అన్ని సబ్ సెంటర్లలో కూడా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలతోపాటు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని నివేదిక ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, దిశ డీఎండిఓ సాయికుమార్, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్, మారి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సదానందం, ట్రాన్స్ జెండర్ జిల్లా టీం లీడర్ గౌరీ, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## సింగరేణి ఎస్ఈని కలసిన నాయకులు

భూపాలపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి ఎస్ఈగా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును సోమవారం పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ మంగలపల్లి తిరుపతి, కాంట్రాక్టర్‌లు సాంబశివరావు, వెంకటేశ్వర్‌రావు, జగన్‌మోహన్‌రావు, బట్టు శ్రీనివాస్ , వెంకన్న, బండారి కోమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో గీతా జయంతి

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షరాధా స్కూల్‌లో హిందూ పవిత్ర గ్రంథం అయిన భగవద్గీత పుట్టినరోజును గీతా జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గీతా జయంతి ప్రతి సంవత్సరం హిందూ కేంద్రమానం ప్రకారం మార్గశిర మాసంలో శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి గీతా జయంతిగా జరుపుకుంటారని అన్నారు. భగవద్గీత మన యొక్క జీవితం కర్తవ్యం, ఆధ్యాత్మికత గురించి తెలియజేస్తూ శాశ్వతమైన జ్ఞానాన్ని కలిగి ఉందని కురుక్షేత్ర యుద్ధ భూమిలో శ్రీకృష్ణుడు అర్జునునితో తన దైవిక బోధలను పంచుకున్న రోజులు గీతా జయంతిగా జరుపుతారని అన్నారు. మన ఆలోచనల్ని శాంతి వైపు స్పష్టత వైపు ధర్మం వైపు భగవద్గీత నడిపిస్తుందని అన్నారు. గీతా సారాన్ని మనం తెలుసుకొని ప్రతి ఒక్క భారతీయుడు సత్యం ధర్మం వైపు ప్రయాణించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దశ అవతారాలతో కృష్ణుడు అర్జునుడు గోద వేషధారణలో అలరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు పాడి వినిపించారు. గోదా కళ్యాణం నాటకాన్ని ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ధర్మసాగర్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**హనుమకొండ బ్యూరో. డిసెంబర్ 1.** ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని, ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని, గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సీ ఎం రేవంత్ రెడ్డి

### ఏ బి ఎస్ ఎఫ్ సేవాలాల్ విద్యార్థి సేన నాయకుల రాస్తా రోకో



**డిసెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని ప్రతిపక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత, వారి తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇవ్వకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే అని ఏ బి ఎస్ ఎఫ్ మరియు సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో హనుమకొండ నయీమ్ నగర్ లో భారీ ఎత్తున రాస్తారోకో ఆందోళన చేయడంతో హనుమ కొండ లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో హనుమకొండ పోలీసులు అడ్డుకోవడం జరిగింది. అనంతరం ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ లు మాట్లాడుతూ నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. లేకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడ తామని విద్యార్థి సంఘ నాయకులు మంద నరేష్, మురళి నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ మరియు సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు ఇస్లావత్ మోహన్ నాయక్, కునుసోతు ప్రవీణ్ నాయక్, భరత్, కిరణ్. నవ్య, సాయి, ప్రవళిక, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించండి

### ఆర్టీసీ ఎండి కి విశ్రాంత ఉద్యోగుల సారథి కమిటీ విజ్ఞాప

**డిసెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు తమ బకాయిలు వెంటనే చెల్లించాలని హైదరాబాద్ బస్సు భవన్లో సోమవారం ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డిని విశ్రాంత ఉద్యోగులు కలిసి తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విజ్ఞాపన పత్రాన్ని తీసుకున్న ఎండి వై. నాగిరెడ్డి విజ్ఞాపన పత్రం మొత్తం చదివి అందులోని ప్రతి అంశాన్ని సారధ్య కమిటీతో చర్చించడం జరిగింది. అనంతరం ఒక్కొక్కటిగా చర్చించి వాటి పరిష్కారం కోసం మంగళవారం సంబంధిత అధికారులను పిలిపించి ఇట్టి సమస్యల విషయంలో చర్చించ డానికి సమావేశం ఏర్పాటు చేయాలని ఎండి ఆఫీసు సూపరిడెంట్ ని పిలిచి ఆదేశించారు. ఇచ్చిన విజ్ఞాపన పత్రం పైన చర్చించే అంశాలను వారే స్వయంగా వ్రాసి ఇవ్వడం జరిగింది. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి 15 నిమిషాలు సారథి కమిటీ తో చర్చించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న ఎండి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల



సారథ్య కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ముఖ్యంగా 2017 అరియర్స్, గ్రాడ్యుటి, మరియు లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్, లీవ్ ఎన్కాష్మెంట్ సమస్యలపై మెమోరాండం అందజేశామని తదుపరి ఎండి వద్ద నుంచి సానుకూలమైన స్పదన రానట్లయితే తదుపరి కార్యాచరణ తప్పనిసరి ఉంటుంది అని అన్నారు. ప్రస్తుతం రిటైర్ అయ్యే వారి గ్రాడ్యుటి ని ఒక్కోనెల ఇస్తున్నామని ఎండి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సారథ్య కమిటీ నాయకులు చంద్రారెడ్డి, లక్ష్మయ్య, కనకయ్య , హమీద్ అలీ , చిన్నయ్య ,ప్రకాష్ , సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర మహోన్నతమైనది

### గ్రేటర్ వరంగల్ 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత

**డిసెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో 3వ రోజు ను మహిళా విభాగం గ్రేటర్ వరంగల్ 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత నేతృత్వంలో బతుకమ్మ వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ కీలక భూమిక పోషించిందని అన్నారు. మన నేల మన పండుగ మన అస్తిత్వం కోణంలో బతుకమ్మ పండగ విశ్వవ్యాప్తమైందని తెలిపారు. ప్రకృతిని కొలిచే పండుగ బతుకమ్మ అని తెలిపారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో మన పండుగలకు, బతుకమ్మకు విశేషమైన ప్రాధాన్యం, మహిళలకు బతుకమ్మ చీరలను అందించడం జరిగిందని ఇమ్మడి లోహిత అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలల్లో మన పండుగలను పట్టించుకోకపోవడం, బతుకమ్మ చీరలు బంద్ అయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మహిళా కమిటీ అధ్యక్షురాల్లు మూగల విజయ, కొంతం విజయలక్ష్మి, నాయిని సరస్వతి, ఎరుకొండ హైమావతి, జోసఫ్ పూర్ణిమ, కర్రు రజిత, కుమ్మరి లలిత, పి శ్వేతా రెడ్డి, జన్ను విజయ లక్ష్మీ, నీరటి పావని, నాయకురాల్లు జ్యోతి, దేవమ్మ, ఎస్. సులోచన, రాధ, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మైనర్ బాలికను ప్రేమంచమని వేధించిన వ్యక్తికి జైలు శిక్ష

కాజీపేట్ డిసెంబర్ 1(ప్రభాతవార్త)

మడికొండ సీఐ,పుల్యాల.కిషన్ తేది 10.11.2022 నాడు మడికొండ గ్రామానికి చెందిన మైనర్ బాలిక కాలేజీ కి వెళ్ళివచ్చి ఇంట్లో కూర్చొని ఏడుస్తుండగా బాలిక తండ్రి బాలికను ప్రశ్నించగా బాలిక ఏడుస్తూ మడికొండ గ్రామానికి చెందిన కొత్తపల్లి.జగదీష్ అనే వ్యక్తి బాలిక కాలేజీకి వెళ్ళివస్తుండగా గత 3 నెలల నుండి ప్రేమించమని వెంట పడుతూ, ప్రేమించకపోతే చంపుతానని బెదిరిస్తున్నాడు అని తండ్రికి చెప్పడంతో తండ్రి మడికొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ధరఖాస్తు ఇవ్వగ అప్పటి ఎస్.ఐ జి.దివ్య పోక్స్ చట్టం కింద కేసు పెట్టి జగదీష్ పై కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చెయ్యగా,కోర్టు విచారణలో భాగంగా 8 మంది సాక్షులను కోర్టు కాన్స్టేబుల్ వి.రాజేష్ సాక్షులను కోర్టు లో ప్రవేశపెట్టగా,ప్రాసిక్యూషన్ తరపున బి.రాజమల్లారెడ్డి వాదించగా నిందితుడిపై నేరం రుజువు అయినందున హన్మకొండ మొదటి అదనపు జిల్లా జడ్జి, బి.అపర్ణ దేవి మూడు సవత్సరల జైలు శిక్ష,1000/రూపాయల జరిమానా విధించారు. బాధితురాలికి 50000/ రూపాయలు లీగల్ ఎయిడ్ సర్వీస్ నుండి చెల్లించాలని తీర్పు ఇచ్చారు.అని మడికొండ సీఐ, పుల్యాల.కిషన్, తెలిపారు. భరోసా సర్వీస్ నుండి సిహెచ్.నీరజ,కోర్టు లైసన్ ఆఫీసర్ పరమేశ్వరి, కోర్ట్ హోంగార్డ్,సదానందం, మడికొండ పోలీస్ వారు సహకరించారని తెలిపారు.ఈ సందర్బంగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్, కిషన్ మాట్లాడుతు ఎవరైనా అమ్మాయిల పట్ల తప్పుగా ప్రవర్తిస్తే వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని స్త్రీల భద్రత విషయంలో రాజి పడే సవాలే లేదని చెప్పారు.

## యువతిపై కెమికల్‌తో దాడి

కాజీపేట్ డిసెంబర్ 1(ప్రభాతవార్త)

గాయాలపాలైన యువతి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు. పరారీలో నిందితులు.విచారణ చేపట్టిన పోలీసులు.కాజీపేట మండలం కడిపికొండ గ్రామ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువతిపై గుర్తుతెలియని వ్యక్తులు కెమికల్ తో దాడి చేసిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు.జఫర్ గఢ్ గ్రామానికి చెందిన యువతి హన్మకొండలోని ఓ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ చదువుతోంది. సోమవారం సాయంత్రం కళాశాలకు వెళ్లి అమ్మమ్మ ఊరు వెంకటాపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తోంది. ఈ క్రమంలో కడిపికొండ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు యువతి రాక కోసం కాపు కాసి కెమికల్ తో దాడి చేశారు. ఈ దాడిలో యువతీకి గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం స్థానికులు అంబులెన్స్ లో ఎంజీఎం తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు

కాజీపేట్ డిసెంబర్ 1(ప్రభాతవార్త)



గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి.రమేష్ కవిత కుమారి 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు,మండల అధ్యక్షులు,మాజీ డివిజన్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి,మాజీ టెంపుల్ చైర్మన్,యూత్ ప్రెసిడెంట్, పాత్రికేయులు, డైరెక్టర్లు,ప్రముఖ,పారిశ్రామికవేత్తలు,విద్యా సంస్థలు అధినేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ చెంత చేరిన మెరిట్ కిరణ్

## రెడ్ కో మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన మెరిట్ విద్యాసంస్థల చైర్మన్ పోరిక కిరణ్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ నుంచి బి ఆర్ ఎస్ సర్పంచిగా పోటీలో ఉండనున్నారు. మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి మరియు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ ఆధ్వర్యంలో కిరణ్ చేరిక జరిగిపోయింది. మండల కేంద్రంగా గ తఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రంలో వేలాది మంది విద్యార్థులకు విద్య, విద్యాబుద్ధులతోపాటు చక్కని క్రమశిక్షణతో ప్రయోజకులుగా తీర్చి దిద్దిన అపర అనుభవజ్ఞుడైన కిరణ్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం మండలంలో ఆ పార్టీకి అదనపు బలాన్ని చేకూర్చింది. అంతేకాక అనేక మంది యువతీ-యువకులను అనేక రంగాల్లో ప్రోత్సహించి ఉన్నతస్థానాలకు చేర్చిన పోరిక రవికిరణ్ , ఇప్పుడు ప్రజాసేవ కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గ్రామపంచాయతీ సేవకుడిగా ప్రజల ముందుకు రావడం విశేషం అని మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి ఉన్నారు. కిరణ్ సర్పంచ్ గా గోవిందరావుపేట పంచాయతీ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అతని చేతుల్లో పెరిగి ప్రయోజకులైన విద్యావంతులు వారి



కుటుంబ సభ్యులు మండల ప్రజలు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లకవత్ నరసింహనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు అకినేపెల్లి రమేష్, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆలూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భూక్యా దేవనాయక్, మాజీ ఉప సర్పంచ్ హనుమంతరావు, సాంబశివరావు మాచినేని, కంపాటి కృష్ణ, కొడారి విజయ భాస్కర్, తులసీల వెంకటేశ్వరరావు, గోగినేని వెంకటేశ్వరరావు, జరుపుల స్వప్న, మాలోతు రాంసింగ్, సుడినేని రవీందర్రావు, కొత్తూరు వెంకటరామయ్య, జాలిపర్తి రామారావు, గాంధీ, శివ, బాలకృష్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 1:** గీతా జయంతి సందర్భంగా ఏటూరునాగారం లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి, అలివేలి మంగా, పద్మావతి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, మణికంటశర్మ, హాయగ్రీవా చారి బృందం కల్యాణ మహోత్సవ కృతువు ను ఆధ్యాంతం కన్నుల పండుగ నిర్వహించారు . ఈ సందర్భంగా



గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమొగింది . అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవం తిలకించి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో చైర్మన్ అలువాల శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, తాడూరి దీన బంధవా స్వామి ,గుంత రమేష్, నూక ప్రభాకర్, గంజి.రమేష్ అయ్యప్పస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్, సాయిబాబా దేవాలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, అయ్యప్ప గురు స్వాములు వసంత రమేష్, సిద్దు,సమ్మయ్య, మైనర్ బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తారు..

## –జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి క్రీడలను ప్రారం భించారు. అనంతరం వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వి నియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు పాల్గొన్నారు.

# కాజిపేట్‌లా డిగ్రీ మహిళ కాలేజీని తహసిల్దార్ తనిఖీ

**కాజిపేట్ డిసెంబర్ 1(ప్రభాతవార్త)**

కాజీపేట మండల పరిధిలోగల లా డిగ్రీ మహిళ కాలేజీని కాజీపేట తహసిల్దార్,సోమవారం,ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ తనిఖీ లో తహశీల్దార్,బావుసింగ్,ప్రభుత్వ లా మహిళ డిగ్రీ కళాశాలలో అక్కడ విద్యార్థులకు ఉండే సౌకర్యాలను పరిశీలించారు. ఈ తనిఖీ ప్రభుత్వ మహిళ డిగ్రీ లా కళాశాల విద్యా సంస్థను లక్ష్యంగా,తనిఖీకి గల కారణం విద్యార్థులు మోలిక సదుపాయాలు ఇతర సౌకర్యాలను పరిశీలించి కళాశాల సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మండల్,గిరిధర్లు,ఆర్.ఐ.కృష్ణ, ఆరఐ.శివ,పాల్గొన్నారు.




# ఏకగ్రీవమైన కోటగడ్డ గ్రామపంచాయతీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మండలంలోని కోటగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. ఈ పంచాయతీ సర్పంచ్ నామినేషన్లలో ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో పంచాయితీ మూడవ తేదీన ఏకగ్రీవం అయినట్లుగా అది .కారులు ప్రకటించబోతున్నారు. సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ లిల్లీ నియామకం లాంచనం అయ్యింది. అంతేకాక మండల వ్యాప్తంగా 154 వార్డులలో 30 వార్డులకు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్ దాఖలు కావడంతో వీటిని కూడా అదే రోజు ఏకగ్రీవమైనట్లుగా అభ్యర్థుల పేర్లతో సహా ప్రకటించనున్నారు. మరో నాలుగు వార్డులలో రంగాపురంలో ఒకటి, కోట గడ్డ లో మూడు వార్డులలో ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;** పత్తి పత్తి దళారులతో రైతులు మోసపోవద్దని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. సోమవారం వెంకటాపూర్ మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ పరిధిలోగల ఎన్నికల నామినేషన్ నిమిత్తం తిమ్మాపూర్ వెళ్తున్న క్రమంలో పత్తి దళారులు కనబడడంతో అక్కడ ఆగి రైతులతో మాట్లాడారు. పత్తి దళారులను నమ్మి పత్తి వేయద్దు అని సూచనలు చేశారు. సి సి ఐ ములుగు జిల్లాలో ఉంది అని రైతులకు తెలిపారు. వెంటనే వారి కాంటను తనిఖీ చేసి ఇంకోసారి ఈ మండలంలో రైతులను మోసం చేయొద్దని దళారులకు సూచించారు, వారి వెంట పోలీస్ సిబ్బంది రైతులు ఉన్నారు.

# బీసీ జేఏసీ సంఘం కాళేశ్వరం అధ్యక్షునిగా అడప సమ్మయ్య

**మహదేవపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బీసీ కుల జేఏసీ అధ్యక్షులుగా అడప సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరంలోని ప్రధాన కూడలిలో జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి, జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎస్కె జానీ, గౌరవ సలహాదారు మెంగాని అశోక్, ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్, ఉప అధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, ప్రచార కార్యదర్శి కీర్తి శంకర్, సోషల్ మీడియా బాధ్యులు నాగుల సంతోష్, కార్యవర్గ సభ్యులు సల్పల శంకరయ్య, మొగిలి, నిట్టూరి సంతోష్, శనిగరం శంకరయ్య, జక్కం మొగిలి, పసునూటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మసాగర్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ధర్మసాగర్ డిసెంబర్ 1 ( ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ డిపిఎం రాజేంద్రప్రసాద్ ఏపీఎం దేవానంద్ సీసీ శ్రీనివాస్ దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.




## ధర్మసాగర్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ధర్మసాగర్ డిసెంబర్ 1 ( ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే



విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ డిపిఎం రాజేంద్రప్రసాద్ ఏపీఎం దేవానంద్ సీసీ శ్రీనివాస్ దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ పి హెచ్ సి ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

**ధర్మసాగర్ డిసెంబర్ (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని ధర్మసాగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ధర్మసాగర్ బస్టాండ్ అమరవీరుల స్థూపం వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి అరుణ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ జగదీశ్వర్ ప్రసాద్ పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ రుచిత సూపర్వైజర్ కే రామ్ మోహన రావు నర్సింగ్ ఆఫీసర్స్ సునీత రాజ్యలక్ష్మి ౣ ల్యాబ్ టెక్నీషియన్ కాజా అజీముద్దీన్ హెల్త్ అసిస్టెంట్ విద్యాపతి కరుణాకర్ ఆయుష్ ఫార్మసిస్ట్ శ్రీకాంత్ రాఘవేందర్ శాంతి కేజీబీవీ ట్యూటర్ పౌర్ణమి వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ. వి. వి పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**డిసెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**





:1969 70 సంవత్సరానికి చెందిన ఏ వి వి పాఠశాల విద్యార్థులు సోమవారం రోజున సుశీల్ గార్డెన్ లో సలువాజీ ఆంజనేయులు ప్రారంభ ఉపన్యాసంతో కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా ఏ వి వి పూర్వ విద్యార్థి ఆంజనేయులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఒక మధుర స్మృతి అని తెలుపుతూ, ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ చిన్ననాటి మిత్రులం అందరం కూడా గత 7 సంవత్సరాలుగా ఇలా ప్రతి సంవత్సరం కలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. చిన్ననాటి మిత్రుల కష్టసుఖాలలో పాలుపంచుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. సుమారు వందమంది కలుసుకున్న ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ తమ చిన్ననాటి జ్ఞాపకాలని తలుచుకుంటూ ఆనందపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో చాలా ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులందరికీ జైన గోపీనాథ్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులందరికి గిఫ్ట్ లను అందించడం జరిగింది. అదేవిధంగా ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన కమిటీ సభ్యులు చందా రఘువీర్, గుమ్మడవెల్లి సత్యనారాయణ, నాగ బండి మహాబలేశ్వర్, రేకులపల్లి వెంకన్న, మంద ప్రకాష్, పల్లెర్ల వీరన్న, టి. సుబ్రమణ్యం, ఏ. వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధర్మసాగర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి

**ధర్మసాగర్ డిసెంబర్ 1 (ప్రభాతవార్త):**




ధర్మసాగర్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మోడల్ కాలనీకి చెందిన ఇసంపల్లి సురేఖ రమేష్ సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి సురేఖమాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని గ్రామ ప్రజలకు మేధావులకు అభ్యుదయ వాదులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మాజీ ప్రజా ప్రతినిధులకు సంఘసంస్కర్తలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల ఆధారంగా గ్రామానికి సేవ చేయడానికి ఇచ్చిన ఈ అవకాశాన్ని బట్ట మొదటగా వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోనీ పారిశుద్ధ్య నీటి సరఫరా సమస్యలను కాలనీలల్లోని సీసీ రోడ్ల పునరుద్ధరణకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే ఆర్థిక సదుపాయాలను అందిపుచ్చుకొని నా సాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాననే ప్రతిపాదన మేరకు ఆ ప్రాంతంలో హైదరాబాదును తలపించే జలవిహార్ ను నిర్మించి వందల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. మాడల్ కాలనీవాసులకు మాడల్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారం దిశగా నాకు మద్దతుగా నిలిచి ముందుకు నిలబడి నడిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల శ్రావణ్ కుమార్ కొంతం విజయ జనగాని సరోజన నాయని విజయ లక్షి ౣ, బొడ్డు ప్రమీల ప్రవళిక నక్క యమున మంజుల లత సుమలత మూల సావిత్రి ఉమా మహమ్మద్ సిరాజ్ కల రాజేశ్వరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ల రద్దుకు అసెంబ్లీ లో తీర్మానం చేయాలి

**హక్కుల సారధి పోరాటాల వారధ సిఐటియుకార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోటలేబర్ కోడ్ల రద్దుకు పోరాడాలిసిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

**డిసెంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం రైతు ఉద్యమ స్ఫూర్తితో యావత్ కార్మిక లోకం పోరాడాల్సిన ఆసన్నమైందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండ నగరంలోని పిఆర్ రెడ్డి భవనం లో సోమవారం సీఐటీయూ జిల్లా రెండవ మహాసభ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ ప్రసంగించారు. బీజేపీమోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేయాలన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం యూనియన్లు పెట్టుకుని పోరాడే హక్కును తొలగించేందుకు ప్రయత్నిస్తూ యజమానులకు అవకాశం కల్పిస్తూ నాలుగు లేజర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. ఇది కార్మికుల శ్రమను దోచుకోవడమే అన్నారు. సింగరేణి, ఎల్ సీ, గనులు, బీఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాలనే అనుసరిస్తోందని విమర్శించారు. మహాసభలో భవిష్యత్ ఉద్యమాలకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మోడీ ప్రజ్యావతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు... పని గంటల హక్కును మోడీ తీసుకువచ్చిన లేబర్ కోడుల వలన 12 గంటలకు పెరిగిందని కనీస వేతనాలు అడిగే హక్కును కోల్పోతున్నారని రాత్రి వేళల్లో మహిళలతో పని చేయించే విధంగా చట్టాలలో మార్పు తీసుకోవచ్చారని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు జే. వెంకటేష్, కాసు మాధవి, కూరపాటి రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య, కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ జి. ప్రభాకర్ రెడ్డి, మెట్టు రవి, పుల్లా అశోక్, సంఘాల మొగిలి, బొల్లారం సంపత్, కే. ఐలయ్య, రజిత, బి. మహేష్ లతోపాటు ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ మహమ్మారిని అంతం చేయాలి

**నగరంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ**

**ఎయిడ్స్ నివారణకు ప్రత్యేక చర్యలు అవసరం**

**డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి శ్రీమతి నిర్మల గీతాంబా**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి సాంబశివరావు**

వరంగల్ సిటీ డిసెంబర్ 1 ప్రభాతవార్త



ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ నుండి ఐఎంఏ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా దేవి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి శ్రీమతి నిర్మల గీతాంబా, సెకండ్ అడిషనల్ జడ్జి/ డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్, ఎంజీఎం సూపరింటెండెంట్ డా.హరి చందర్ రెడ్డి, సి.కె.ఎం సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ దేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమిష్టిగా ఉండడం వలన కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని అన్నారు. ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారు. కుటుంబ పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని సమాజానికి హానిగలుగకుండా బాధ్యత వహించాలని తలన్నారు. ఎయిడ్స్ నివారణకు ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి ముందుగా హెచ్ఐవి తో ప్రారంభమై సురక్షి తంగా లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజీవలు, రక్తము మార్పిడి హెచ్ఐవి కలిగిన తల్లి నుండి బిడ్డకు సోకే ప్రమాదాలు ఉంటాయని వివరించారు. గర్భం దాల్చిన ప్రతి స్త్రీకి హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని ఎవరైనా వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే వారికి తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ఐ సి టి సి, పి పి టి సి టి లలో ఉచితముగా పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలను ఇస్తూ వారికి చికిత్స అందిస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలో వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది ప్రయత్నం చేస్తూ తగిన ఫలితాలు రాబట్టి ఎయిడ్స్ వ్యాధి విస్తరించకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.మోహన్ సింగ్, డా.విజయకుమార్, డా.ఉదయ్ రాజ్, డా.వంశీకృష్ణ,, డా.అజీజ్ అహ్మద్, పల్లె దావకాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది డి పి ఎం సుధాకర్ డిఐఎస్ రామకృష్ణ ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్డ్ ట్రక్కర్స్, వర్డ్ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారి టు కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**టి పిసిసి డాక్టర్ సెల్ హెల్త్ కేర్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాగాది రమేష్**

వరంగల్ సిటి డిసెంబర్1 ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టి పిసిసి) డాక్టర్ సెల్ హెల్త్ కేర్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా బాగాది రమేష్ ను నియామిస్తూ టి పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాగాది రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ భాధ్యతలు అప్పజెప్పినట్టుగా నా వంతు ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు, జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## ముల్కనూర్ వైద్య అధికారికి పదోన్నతి

భీమదేవరపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:



ముల్కనూర్ ప్రభుత్వ వైద్య అధికారికి పదోన్నతి పొందారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందిస్తున్న డాక్టర్ ప్రదీప్ రెడ్డి కి డిప్యూటీ జిల్లా వైద్యాధికారిగా పదోన్నతి పొందారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల చెందిన అన్ని వర్గాల వ్యాధిగ్రస్తుల తో పాటు టీ బివ్యాధిగ్రస్తులకు సేవలందించినందుకు గాను ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంశలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు పాత్రికేయ మిత్రులకు సహకరించిన వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పై స్పందించని కౌన్సిల్ సమావేశం ఎందుకు

**సమావేశం వద్ద పోలీసుల అత్యుత్సాహం మంచిది కాదు**

**ప్రజా సమస్యలపై కార్పొరేషన్ అధికారులు స్పదించడం లేదు**

**మాజి మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

వరంగల్ సిటి డిసెంబర్1 ప్రభాతవార్త



గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుకు ముందస్తు చర్యల్లో భాగంగా కౌన్సిల్ హాల్ దగ్గర బారీ భద్రతతో కూడిన పోలీస్ బందోబస్తును ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ హాల్ కు చేరుకోవడానికి వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేరుకోగానే పోలీసులు అతని వద్దకు చేరుకుని కారు లోనికి అనుమతి లేదంటు తెలుపడంతో అసహానానికి లోనై పోలీసులపై మండి పడ్డారు. తనీఖీల పేరుతో మమ్మల్ని బందిపోటు దొంగల చూడడం పోలీసులకు ఇంత అత్యుత్సాహం మంచిది కాదని, నక్సలైట్ ఉన్న సమయంలో ఇంత బందోబస్తు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ హాల్ లో నేతల నడుమ సయోధ్య కుదరక ఆదిలోనే రసాభాసగా సాగుతున్న తరుణంలో కమిషనర్, మేయర్ పై ఎమ్మెల్సీ సారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నగర అభివృద్ధికి, ప్రజల సమస్యలపై కూడా అధికారులు దాటి వేసే ధోరణి తో వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రజా సమస్యలపై ఏ ఒక్క గ్రేటర్ వరంగల్ ప్రభుత్వ అధికారి స్పందించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ ఉందని, అభివృద్ధిపై స్పందించని కౌన్సిల్ సమావేశం ఎందుకంటూ అసహనం వ్యక్తం చేసారు. 1982 నుండి రాజకీయంలో కౌన్సిలర్ గా, మంత్రిగా పని చేసిన అనుభవం ఉందని ఇదేనా మీరు చేస్తున్న అభివృద్ధి అంటూ ఎజెండా పేపర్లు చించి వేశారు. కౌన్సిల్ సమావేశం అనంతరం మీడియా సమావేశానికి రాకుండా దాటి వేస్తూ వెళ్లి పోవడం కొసమెరుపు.

## అభివృద్ధి కి అడ్డుగా అధికారులు

**రోడ్డు పనులను నిలిపి వేసి చోద్యం చూస్తున్నారు**

**అబ్బని కుంట కాలని వాసులు**

వరంగల్ సిటి డిసెంబర్1 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ 27వ డివిజన్ అబ్బని కుంట కాలని లోని రోడ్డు పనులు మద్యాంతరంగా నిలిపివేసి కాలని వాసులకు ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు న్యాయం అని గ్రేటర్ అధికారుల పై అబ్బని కుంట నివాసులు మండిపడ్డారు. సోమవారం 27వ డివిజన్ అబ్బని కుంట నివాసులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ లో సోమవారం జరిగే గ్రీవెన్స్ లో కాలని సమస్యలు, రోడ్డు అభివృద్ధి పనులు నిలిపివేసిన సంఘటన పై వినతిపత్రాన్ని ఇవ్వడానికి పెద్ద సంఖ్యలో మహిళలు మున్సిపల్ కార్పొరేషన్ కు చేరుకున్నారు. కార్పొరేషన్ కు వచ్చాక గ్రేటర్ కౌన్సిల్ సమావేశం అని తెలియగానే పెద్ద ఎత్తున కౌన్సిల్ హాల్ గేట్ బయట ఆందోళన చేపట్టారు. అబ్బని కుంట కాలనీలో కావాలని కక్ష కట్టి పోస్తున్న సిసి రోడ్లు మధ్యంతరంగా నిలిపి వేసి చొద్యం చూస్తున్నారని అన్నారు. అబ్బనికుంట అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నారని మహిళలు అన్నారు. కమిషనర్ మా రోడ్డు పనులు ఆపడం కాదని, అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

పర్వతగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటారని డాక్టర్ మానస అన్నారు. సోమవారం యుపిఎస్ అనంతరం పాఠశాలలో కిషోర్ రక్ష పథకంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ టెస్ట్, హైట్, వెయిట్ తరతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎం.శివశంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు ఇంటి వద్ద పౌష్టిక ఆహారాన్ని అందించవలెనని, సీజనల్‌గా లభించే ఫ్రూట్స్, ఆకుకూరలు, పాలు, ఎగ్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, ఏఎన్ఎం రజిత ఆశ కార్యకర్త సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :*

ఎన్నికల నిర్వహణలో సంబంధిత విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. సోమవారం జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, నామినేషన్ రిజిస్టర్లు, వీడియోరికార్డింగ్ భద్రతా చర్యల అమలువంటి అంశాలను సమగ్రంగా తనిఖీచేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ చిన్నలోపం జరగకుండా సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రజాస్వామ్య ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ సుహాసిని, ఎంపీడీవోలు, ఎంపీఓ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.






## పసరమడ్ల జీపీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రియాంక నామినేషన్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ మండలం పసరమడ్ల గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా మిద్దెపాక ప్రియాంక కరుణాకర్ నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం మండలంలోని శామీర్‌పేట పంచాయతీ కార్యాలయంలో రెండవ విడతలో భాగంగా పసరమడ్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మిద్దెపాక ప్రియాంక కరుణాకర్ కౌంటర్‌లో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం ప్రియాంక మాట్లాడుతూ పసరమడ్ల గ్రామాభివృద్ధికి తన శాయశక్తులా కృషిచేస్తానని, గ్రామ ప్రజలు ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలన్నారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు ఓటువేసి గెలిపించాలని ప్రియాంక కరుణాకర్ కోరారు.



## కేటీఆర్‌పై అనుచితవ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..!

**- కడియంశ్రీహరికి హార్పిక్, బ్రష్ పంపిస్తాం..!!**

**- బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఇకపై కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం హెచ్చరించారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి ఇటీవల బీఆర్ఎస్, కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ప్రయోజనాలకోసం జీవితాంతం కేటీఆర్ నాయకత్వాన్ని మెచ్చుకుని, అదే నాయకత్వంతో పదవులు అందుకున్నవారు ఈ రోజు రాజకీయ లాభాల కోసం నోటికి వచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాజకీయ అవినీతికి నిదర్శనంగా నిలిచిన కడియంకు ప్రతీకగా హార్పిక్, బాత్రూమ్ కడిగే బ్రష్‌ను ప్రతీష్టాత్మకంగా పంపిస్తామని వారు స్పష్టం చేశారు. గతంలో చేసిన పొగడ్తలు ఇప్పుడు మర్చిపోయారా..అని ప్రశ్నించారు. సమావేశంలో కడియం శ్రీహరి గతంలో కేటీఆర్ పనితీరు గురించి చేసిన ప్రశంసల వీడియోలు చూపించి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మీరే చెప్పిన మాటలు మీకే చెంపపెట్టు అయ్యే రోజులు వచ్చాయని, అప్పట్లో మీ మాటలు నిజమైతే, ఇప్పుడు మీరు మాట్లాడుతున్నది అబద్ధమవుతుందన్నారు. అప్పట్లో అబద్ధమైతే, ప్రజలను మోసగించినట్టే" అని వ్యాఖ్యానించారు.ఘనపూర్ ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు సమాధానం చెప్పడానికి ధైర్యం ఉందా... అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి గారూ మీ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటైనా అమలయ్యిందా అని అడిగారు. ఓటు వేయించిన అదే ప్రజలను ఈ రోజు మీరు ఎందుకు చూడట్లేదు..? మీరు ఇచ్చిన మాటలు మర్చిపోయినా, ప్రజలు మరచిపోలేదు కదా అని నిలదీశారు.కారు గుర్తుపై గెలిచి ఇప్పుడు చేతులు మార్చడమేనా మీ పని అన్నారు. నాయకులు తీవ్రంగా స్పందిస్తూ కారు గుర్తుపై గెలిచిన మీరు, ఇప్పుడు కాంగ్రెస్ కుర్చీలో కూర్చొని బీఆర్ఎస్‌పై విషం చిమ్మడం అనైతికం అని, నిజంగా ధైర్యం ఉంటే ముందుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. మళ్లీ ప్రజల ముందుకు రండి... ప్రజలు ఎవరికీ తీర్పు ఇస్తారో అప్పుడు తెలుస్తుందని సవాలు విసిరారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకపై ఊరుకోము అని హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలు చేయండి, కానీ వ్యక్తిత్వ దూషణచేస్తే ప్రతిస్పందన ఘాటుగానే ఉంటుందని వారు స్పష్టం చేశారు. పార్టీకోసం కాదు తెలంగాణకోసం పోరాటం సమావేశం ముగింపులో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ నిర్మాణంకోసం శ్రమించిన నేతలపై పిచ్చి ఆరోపణలు చేయడం కంటే, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ముఖ్యం. ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేనివారు, మాటల పోరాటంతో ప్రజలను మోసం చేయలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, మండల అధ్యక్షులు శశి, యాకన్న, నాయకులు తరుణ్, రంజిత్, ప్రదీప్, సాయి, ఉపేందర్, విద్యా సాగర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్ వేసిన పిన్నింటి కావ్యశ్రీ

*బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పిన్నింటి కావ్యశ్రీరెడ్డి నామినేషన్ వేశారు.



కాంగ్రెస్ పార్టీ నిరుపేదల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతాయని, ప్రజలు ఆశీర్వదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందిస్తానని వారు తెలిపారు. జనరల్ స్థానాల్లో మహిళ అయిన నేను సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి మహిళల సమస్యల పట్ల పోరాటానికి వెనకాడనని వారన్నారు. మహిళలకు అన్ని రంగాలలో సమన్యాయం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

## ఆయుష్మాన్ హాస్పటల్‌లో అరుదైన కపాల శస్త్రచికిత్స

*జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :*

ఆస్పత్రి మొదటి వార్షికోత్సవంలోనే సాధారణ రుసుముతో అరుదైన కపాల (తల ఎముక) శస్త్రచికిత్సను జనగామ జిల్లాకేంద్రంలోని ఆయుష్మాన్ హాస్పటల్ వైద్యబృందం విజయవంతంగా పూర్తి చేసిందని.. ఇది ఆస్పత్రి సామర్థ్యానికి నిదర్శనమని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జైన రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తిరుమలగిరి ప్రాంతానికి చెందిన ప్రవీణ్(25) అనే యువకుడు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరాడని, ఈసందర్భంగా అతడికి వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో మెదడు సమీపంలోని తల ఎముకలు మూడుచోట్ల విరిగినట్లు గుర్తించారన్నారు. కాగా, కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే సాధ్యమయ్యే ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్సను జనగామలోనే ఆయుష్మాన్ హాస్పిటల్ వైద్యులైన డాక్టర్ పోకల సతీష్, డాక్టర్ అభిలాష్, డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ కిరణ్, డాక్టర్ జూయిలీ వారి బృందం సోమవారం ఉదయం సమర్థవంతంగా నిర్వహించారన్నారు. రోగితల మొత్తం ఓపెన్ చేసి విరిగిన ఎముకలను సరైన స్థానంలో అమర్చి మూడు చోట్ల నిర్వహించిన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం ప్రవీణ్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారన్నారు. అనంతరం ఆస్పత్రి ఎం.డి. డా.జైన రమేష్ మాట్లాడుతూ జనగామ వంటి పట్టణంలో సాధారణ రుసుముతో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను చేయగలగడం ఆస్పత్రి సామర్థ్యానికి నిదర్శనమని తెలిపారు. ఐతే ఆస్పత్రి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఈ విజయవంతమైన ఆపరేషన్ తమబృందం ప్రతిభకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్లిష్ట శస్త్ర చికిత్సలను మరింత ప్రగతిశీలంగా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఆరోగ్య సమస్యల కోసం ప్రజలు జనగామ ఆయుష్మాన్ హాస్పిటల్‌ను సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

*బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. సోమవారం మండలంలోని పడమటి కేశపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జంగిటి సంగీత విద్యానాథ్ సోమవారం నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

*జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :*

మత్తు పదార్థాల వ్యసన, నివారణ పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ప్రభుత్వ వైద్యకళాశాల విద్యార్థులు, మహిళా అభివృద్ధి సంస్థ (డీడీఏసీ) సంస్థ సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డబ్ల్యూడీఎస్-డీడీఏసీ ప్రెసిడెంట్ సిద్ధేశ్వర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ మాట్లాడుతూ హెచ్ఐవీ బాధితుల సంరక్షణ వారి మానసిక ఆరోగ్యం, పునరావాసకేంద్రం యొక్క పనితీరు గురించి వివరించారు. ఈ ర్యాలీలో డబ్ల్యూడీఎస్- డీడీఏసీ సిబ్బందితో హాజరయ్యారు.



# బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్తను హింసించిన దుండగులను శిక్షించాలి

## -బీసీ జెసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట,డిసెంబర్ 1,ప్రభాతవార్త



బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి హింసించిన దుండగలను కఠినంగా శిక్షి ంచాలని బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డేగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం,గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్,నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్‌ల ఆధ్వర్యంలో బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్త యాదిగిరి యాదవ్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు దారుణంగా కొట్టడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి మామిడి నాగలక్షి ్మ భర్త యాదిగిరి యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన బోళ్ల వెంకట్ రెడ్డి,ఉట్కూరి సందీప్ రెడ్డిలు కిడ్నాప్ చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టి నువ్వు నీ భార్యను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనీయవద్దని మీరు వేసిన నామినేషన్లను ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు గురి చేయడంపై తీవ్రంగా మడ్డిపడ్డారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ బిడ్డ మామిడి లక్షి ్మ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులైన గొల్ల వెంకట్రెడ్డి సందీప్ రెడ్డి లు సర్పంచ్ అభ్యర్థి లక్షి ్మ భర్త యాదిగిరిని కిడ్నాప్ చేసి నీ భార్యను మా మీదే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయిస్తావా అంటూ ఒడిగట్టిన దుర్మార్గులను పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోవైపు బీసీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అగ్రవర్ణ ఆధిపత్య నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాల్లో బీసీ లు పోటీ చేయకుండా అగ్రకులాలకు చెందిన నాయకులు తమ అనుచరులతో పోటీ చేసే బిసి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలను రాష్ట్రంలో పునరావృత్తం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడాలని అన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన సర్పంచ్ అభ్యర్థి సందీప్ రెడ్డి నీ రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ యాదవ్,నర్సంపేట డివిజన్ నాయకులు గాధం రవి యాదవ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,దుగ్గొండి మండల బీసీ నాయకులు దండు రాంబాబులతో పాటు బీసీ సంఘం నాయకులు,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నర్సంపేట,డిసెంబర్ 1,ప్రభాతవార్త



నర్సంపేట లోని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన పిడిఎస్యు జిల్లా 23వ మహాసభలో పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిపొంగి నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుర్రం అజయ్ మర్రి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా సుభాష్ బోస్, జిల్లా సహాయ కార్యదర్శి ఎడవెల్లి అనిల్ జిల్లా కోశాధికారిగా శివారపు నందిని,జిల్లా కమిటీ సభ్యులుగా భూక్యా విజయ్,గోల్లేనా సిద్ధు, పడిదం రాకేష్, పెద్దకట్ల పవన్ కృష్ణ, సంపత్, వంగేటి మోహన్, ఎండి పర్వాన్,వినయ్ లతో పాటుగా రెండు కోఆప్షన్ సభ్యులతో పాటు మొత్తం 15 మందితో పిడిఎస్యు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సమరశీల ఉద్యమాలను ఉదృతంగా నిర్వహించాలని నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని కోరారు.

## స్థానిక సంస్థల్లో బీసీలు సత్తా చాటండి

నర్సంపేట,డిసెంబర్ 1,ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలని తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి తడిగొప్పుల మల్లేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బీసీలకు కొన్నిసార్లు అవకాశాలు కల్పిస్తూ చాలా సార్లు మాటలు దాటవేస్తూ కొన్నిసార్లు మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నటువంటి రాజకీయ పార్టీలన్నిటికి కూడా చెంపపెట్టు లాగా ఉండాలి అంటే ఇప్పుడు జరగబోతున్న స్థానిక సంస్థల్లో భాగంగా సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి అన్ని గ్రామాల్లో బీసీలు పోటీ చేసిన దగ్గర కచ్చితంగా బీసీలంతా కూడా ఐక్యమత్యంగా,కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా బీసీ నాయకులను గెలిపించుకొని బీసీలలో ఐక్యత ఉందని మేము నిలబడితే ఎలాంటి రాజకీయ పార్టీలైన దిగి రావాల్సిందే అని,నిరూపించాల్సినటువంటి అవసరం ఉన్నది.ఒకవేళ ఇప్పుడు గనుక బీసీలు పట్టు కోల్పోతే భవిష్యత్తులో బీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మే అవకాశం లేదు కాబట్టి నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఈ రాష్ట్రంలో ఎక్కడ బీసీలు పోటీలో ఉన్నా కూడా అక్కడున్నటువంటి బీసీ నాయకులందరూ కుల,మత వర్గ,వర్ణ భేదాలు లేకుండా మంచి నాయకులను ఎన్నుకొని భవిష్యత్తు రాజకీయాలకు శంఖారావం పూరించాల్సినటువంటి అవసరం ఉన్నది. దయచేసి ఈ ఎన్నికల్లో బీసీలు వారి యొక్క ఉనికిని చాటకపోతే భవిష్యత్తులో బీసీలకు రాజకీయ అవకాశాలు సన్నగిల్లడంతో పాటు అంధకారం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.కాబట్టి బీసీ మేధావులారా,జ్ఞానవంతుల్లారా, విద్యార్థులారా, యువజన నాయకుల్లారా మీ మీ ప్రాంతాల్లో పార్టీల కతీతంగా బీసీ నాయకుల పక్షాన నిలబడి వారిని గెలిపించాలని కోరుతున్నాను.

## ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ

చెన్నారావుపేట,డిసెంబర్1,ప్రభాతవార్త

స్థానిక జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నోలాజికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకుని విద్యార్థులు యువకులు ప్రాణాంతక వ్యాధిని నిర్మూలించాలని నినాదాలు ఇచ్చారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సందీప్ ఈ మహమ్మారిపై అవగాహన కల్పించారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజులా,ఆశా వర్కర్స్ బి.చెంచులక్ష్మీ,కె.అనిత విద్యార్థులు వాలంటీర్లు పాల్గొన్నారు.




## గైడు ఉపాధ్యాయులకు, విద్యార్థికి సన్మానం

చెన్నారావుపేట,డిసెంబర్ 1,ప్రభాతవార్త



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గైడు ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి సోమవారం హ్యూమన్ రైట్స్ బాధ్యుల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు.నవంబర్ 28,29,30న తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో జిల్లాస్థాయి ఇన్స్పైర్ మ్యానీక్ బాల వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఇందులో జల్లి పాఠశాల నుండి పదో తరగతి విద్యార్థి బోడ రాజేందర్ రూపొందించిన పవర్ జనరేటర్ యూజింగ్ మ్యాగ్నెటిక్ రిపాల్సన్ ఫోర్స్ అనే ప్రాజెక్టు గ్రీన్ ఎనర్జీ సబ్ తీమ్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విషయం తెలిసిందే.కాగా హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ డిస్టిక్ సెక్రెటరీ సంఘం రమేష్,చెన్నారావుపేట మండల ప్రెసిడెంట్ నరేష్ సెక్రటరీ తిలక్ పాఠశాలకు చేరుకొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి బి రాజేందర్‌ను గైడ్ టీచర్స్ జి లక్ష ్మయ్య,పి.వెంకటేశ్వరరావులను సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం జగన్ మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు.ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు .రాష్ట్రస్థాయిలో సైతం ప్రతిభ చాటాలని తాము ఆకాంక్షి స్తున్నమన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 1,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి,షుగర్,రక్తపూత పరీక్షలు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రావాణాసౌకర్యం,మందులు,ప్రభుత్వం నుండి పారితోషకం అందిస్తుందన్నారు.గ్రామీణప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగ చేసుకోవాలన్నారు.సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు.గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్న పిల్లలకు టికాలు పడేవిధంగా చేయాలన్నారు. డాక్టర్ రాకేష్, సిహెచ్ఓ సలోమి, మహెచ్ఓ సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, ఏఎన్ఎం కత్తి సరస్వతి, రజిత, ప్రభావతి, కోమల, బుజ్జమ్మ, విజయలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కి సిద్ధార్థ విద్యార్థి


చెన్నారావుపేట,డిసెంబర్ 1,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న పల్లకొండ శ్లోక అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు.ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శ్లోక ప్రదర్శించిన ధాన్యం బస్తాలను తక్కువ సమయంలో యంత్రంతో నింపే పద్ధతి అనే అంశంకు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు.ఈ నెలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు.అలాగే పాఠశాల చెందిన యాసం అనన్య ద్వితీయ బహుమతి బోడ వేణు తృతీయ బహుమతి సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ దామర గణేష్ ను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం,కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట,డిసెంబర్1,ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యకులు సౌరపు రమేష్ ఆ పార్టీ కి రాజీనామా చేసి మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ ఆధ్వర్యంలో కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు అపార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ తెలిపారు.చేరిక అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్పంచు అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్,మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య,పల్లకొండ తిరుపతి,అన్న రమేష్,మంగళగిరి సదయ్య,శీలం శంకర్,ఎర్ర రాజన్న,బీమాచారి,సంపత్,మహేందర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**చిట్యాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**



ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం టేకుమట్ల, చిట్యాల మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, రికార్డు నిర్వహణపై సమగ్రంగా సమీక్షి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు సంబంధించిన ప్రతి లావాదేవీని సరైన వరస నంబర్లతో, పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నోటిస్ బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేసి, కేంద్ర వివరాలు, కొనుగోలు సమాచారం, ధరల వివరాలను రైతులకు స్పష్టంగా చూపించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన సూచనల ప్రకారం అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయాధికారులు, తహసిల్దార్లు ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు కార్యకలాపాలను పర్యవేక్షి ంచి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించి, కొనుగోలు ప్రక్రియ లో ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే ఓపిఎం ఎస్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు సమయానికి తరలించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌ఓ కిరణ్ కుమార్, చిట్యాల తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారిని సన్నీ, సివిల్ సప్లైస్ ఆర్ ఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఏరియాలో 68 శాతం బొగ్గు ఉత్పత్తి

**-సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి**


**భూపాలపల్లి, డిసెంబర్1, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా గనులలో గత నవంబర్ మాసంలో 68 శాతం బొగ్గు ఉత్పత్తి చేయటం జరిగిందని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. గత నవంబర్ మాసంలో ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్‌బర్డెన్ వెలికితీత, రవణా తదితర వివరాలను వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గత నవంబర్ మాసంలో 4.45 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 3.02 టన్నులు సాధించామన్నారు. ఓబి 51.50 ఎల్‌బిసిఎం క్యూబిక్ మీటర్లకు గాను 37.69 చేయటం జరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తి 68 శాతం, ఓబి 73శాతం చేశామన్నారు. అదే విధంగా గత నెలలో 4.45 టన్నులకు గాను 2.85 టన్నులను రవాణా చేయటం జరిగిందని వెల్లడించారు. వచ్చే రోజులలో ఏరియాలో నిర్ధేశించిన లక్ష్యంను అధిగమించుటకు ప్రణాళికలను రూపోందించటం జరిగిందన్నారు. భూపాలపల్లి ఏరియాలో నూతన జీఎంను ప్రారంభించటం జరుగుతుందన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన దమ్మన్నపేట సర్పంచ్ అభ్యర్థి గంజి రజనీకాంత్

**రేగొండ డిసెంబర్ 01 ప్రభాతవార్త :**



మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గంజి రజనీకాంత్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ టిక్కెట్టు ఆశించినప్పటికీ కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరినట్లు సమాచారం. టిఆర్ఎస్ లో చేరిన గంజి రజనీకాంత్ కు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి భద్రయ్య, గండ్ర యువసేన నాయకులు అరుణ్, నాయకులు మచ్చిక కిరణ్, పిట్ట బిక్షపతి, సిద్ధ కుమారస్వామి, తాళ్ల పెల్లి నిరంజన్, తూముల కోటి, గంపల అఖిల్, పొలవేణి కుమారస్వామి, జవ్వాజి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

**రేగొండ డిసెంబర్ 01 ప్రభాతవార్త :**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని గుండబోయిన సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆయన కుటుంబాన్ని గౌడ సంఘం నాయకులు పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తడక మల్లేష్, సంఘం నాయకులు తడక సతీష్ గౌడ్, గండి శేఖర్, పూజారి బిక్షపతి, మాడగాని శంకర్, మోటపోతుల సంతోష్, కత్తి శంకర్, మచ్చిక రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ ల కేంద్రాలను సందర్శించిన వర్టికల్ డి.ఎస్.పి నారాయణ

**చిట్యాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**




గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాణ కోసం మండలంలో రెండవ విడత నామినేషన్ ల ప్రక్రియ రెండవ రోజుకు చేరింది. మండలంలో ఎనిమిది క్లస్టర్లను నామినేషన్ల కోసం ఏర్పాటు చేశారు. మండలంలోని జడల్ పేట, నైన్ పాక గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాలను వర్టికల్ డిఎస్పి నారాయణ సోమవారం సందర్శించారు. నామినేషన్ ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం అన్ లోడ్ ను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**చిట్యాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**

ధాన్యం అన్ లోడ్ ను ఎ లాంటి ఆటంకాలు లేకుండా వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని శ్రీ వెంకటేశ్వర పారా బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి, ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లర్‌కు ధాన్యం అన్‌లోడింగ్‌ను వేగవంతం చేయాలని, అలాగే సీఎంఆర్ (కస్టమ్డ్ మిల్డ్ రైస్) సరఫరాను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్‌లోడింగ్, డ్రైయింగ్, స్టోరేజ్, ప్రాసెసింగ్ వంటి దశలను వివరంగా పరిశీలించిన అదనపు కలెక్టర్, ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మిల్లర్‌లను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు–అన్‌లోడింగ్ ప్రక్రియ సమయానికి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి లో చూపిన విధంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డీసీఎస్‌ఓ కిరణ్ కుమార్, సివిల్ సప్లై ఆర్‌ఐ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కమీషనర్‌ను కలసిన నాయకులు

**భూపాలపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి నూతన కమీషనర్‌గా పదవి భాధ్యతలు చేపట్టిన ఉదయ్‌కుమార్‌ను సోమవారం పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ మంగలపల్లి తిరుపతి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు నలిగేటి సతీష్, మైనార్టీ సెల్ జిల్లా అద్యక్షులు కరీం, బట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**భూపాలపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 3న హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ వద్ద చేపట్టే మహాధర్నా పోస్టర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాం, రాష్ట్ర హెల్త్ సెక్రటరీ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించటంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇవ్వటంలో జాప్యం చేస్తున్నందున ఈనెల 3న యూనియన్ ఆద్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టినందున జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసి మెంటర్ వీరభద్రస్వామి తదితరులు పాల్గోన్నారు.



# హెచ్.ఐ.వి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**-జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్**




మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర కీలకం అని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఐ.యం.ఏ హాల్లో జరిగిన కార్యక్రమంలో డియంహెచ్వో మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్థులు క్రమం తప్పకుండా మందులు వాడాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ.ఆర్.టి సిబ్బందివే సలహాలు తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డాక్టర్ చింత రమేష్లు, ప్రోగ్రాం అధికారి విజయ్కుమార్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని ప్రజలందరూ భాగస్వాములై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకు 9511మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా 43మందికి ఉన్నట్లు గుర్తించామని 5228మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించగా ఆరుగురికి ఉన్నట్లు గుర్తించామని, ముగ్గురు గర్భిణీస్త్రీలకు ప్రసవం చేయడం జరిగిందని, తల్లి, బిడ్డలకు మందులు ఇచ్చామన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, రంగోలి పోటీలలో విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు లక్ష్మీనారాయణ, విజయ్, శ్రావణ్, కొప్పు ప్రసాద్, సారయ్య, కె.వి రాజు, రామకృష్ణ, నీలిమశ్వేత, అశోక్, అర్జున్, మౌనిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఎయిడ్స్పై అవగాహన కలిగి ఉండాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో మధ్య వర్తిగా సేవలందిస్తున్న చెన్న మల్లారెడ్డిలు అన్నారు. ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సొసైటిలో ఇంకా కొనసాగుతున్న అపోహలు బాధితుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని, ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృష్టితో సమస్యను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ బాధితులకు చట్టపరమైన రక్షణ, ప్రభుత్వ పథకాలు, లీగల్ ఎయిడ్ ద్వారా అందుతున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాజ్కృష్ణ, రెడ్డి, భూషణం, సుదర్శన్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఐఈఎల్టిఎస్ కోసం ఉచిత శిక్షణ

మహబూబాబాద్, డిసెంబర్1,ప్రభాతవార్త:

బీసి స్టడీ సర్కిల్ ద్వారా ఐఈఎల్టిఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్) విదేశాలలో ఉన్న అత్యుతన్న విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్షిప్లు పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ ఇంచార్జ్ డైరెక్టర్ ఎం.నర్సింహస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులు అయిన అభ్యర్థులు ఈ నెల 1 నుండి 21వరకు టిజి బి.సి స్టడీసర్కిల్ వెబ్సైట్లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పూరినత వివరాలకు 0870-2571192, 040-24071178 నెంబర్ను సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

**-ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్రావు**

బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఎన్నికల ప్రచారానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాస్రావు అన్నారు. మండలంలో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న జరుగనున్న నేపథ్యంలో సోమవారం మండల ఎంపిడివో కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపిడివో దీపికతో మాట్లాడుతూ మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అభ్యర్థుల వ్యయాలకు సంబంధించిన పరిశీలన చేయాలన్నారు. సూపరింటెండెంట్ దైవాదీనం తదితరులు ఉన్నారు.

## బయ్యారంలో అయ్యప్ప పడిపూజ

బయ్యారం,డిసెంబర్1,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ రామగిరి గాంధీ స్వగృహంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. గురుస్వామి పూర్ణచందర్ పడిపూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. 18మెట్లకు పూజ చేసి పడి వెలిగించారు. అంతకుముందు అయ్యప్పస్వామికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో బయ్యారం మండలకేంద్రం మారుమోగింది. ఈ కార్యక్రమంలో స్వాములు మహేందర్, రమేష్రెడ్డి, శ్రీను, నాగరాజు, సాయి, సుమన్, నరేష్, వీరన్న, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న నామినేషన్ల పర్వం

గార్ల,డిసెంబర్1,ప్రభాతవార్త:



గార్ల మండలంలో రెండవ విడతలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు సోమవారం సర్పంచ్ పదవికి అభ్యర్థుల నామినేషన్లు ఊపందుకున్నాయి. మేజర్ గ్రామపంచాయతీ పదవికి సిపిఎం, టిడిపి, బిఆర్ఎస్ పార్టీలు ఉమ్మడిగా బలపర్చిన అభ్యర్థి గంగావత్ భారతిలక్ష్మణ్నాయక్ నామినేషన్ వేశారు. బిజెపి పార్టీ బలపర్చిన అజ్మీర సుమలతరాము, స్వతంత్ర అభ్యర్థిగా మొగిలి రేణుక వెంకన్న నామినేషన్ ధాఖలు చేశారు. మద్దివంచ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి సిపిఐ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా లావుడియా రోజుభీముడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగావత్ లక్ష్మణ్నాయక్, శీలంశెట్టి రమేష్, రాధాకృష్ణ, షఫీయుద్దీన్, శ్రీనివాస్రావు, సత్యవతి, రామకృష్ణ, ఈశ్వర్లింగం, కత్తిసత్యం, రమేష్, యాదగిరి, దరశథ్, శ్రీనివాస్, రమేష్, జనార్ధన్, వీరన్న, వీరభద్రం, కృష్ణయ్య, వెంకన్న, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనలో బాధ్యగా వ్యవహరించాలి

గార్ల,డిసెంబర్1,ప్రభాతవార్త:

ఎయిడ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్మల హైస్కూల్లో జరిగిన అవగాహన సదస్సులో నోడల్ అధికారి రాజ్కుమార్జాదవ్తో కలసి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్షత చూపకూడదన్నారు. హెచ్ఐవి సోకడానికి అనైతిక లైంగిక సంబంధాలు, బ్లడ్ట్రాన్స్ఫ్యూషన్, ఐవి డ్రగ్స్, హోమోసెక్స్, కండోమ్స్ వాడకపోవడం తదితర వాటి వలన ఎయిడ్స్ బారిన పడి ప్రాణాలు కోల్పోవడంతో పాటు కుటుంబం విచ్ఛిన్నం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మేర్సి, ప్రిన్సిపల్ సిస్టర్ జిన్సి, ప్రోగ్రాం ఆఫీసర్లు విజయ్కుమార్, శ్రావణ్కుమార్, గార్ల వైద్యులు హన్మంతరావు, శివకుమార్, విజయ్కుమార్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శివనాయక్, వీరునాయక్, రామకృష్ణ, పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఈ నెల మూడవ తేదీన జిల్లా గిరిజన భవనంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సభిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని దివ్యాంగుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రైల్వే మెగా డిపో తరలింపు ప్రయత్నాలను నిలుపుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్1,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన రైల్వే మెయింటనెన్స్ డిపోను తరలించే ప్రయత్నాలను నిలుపుదల చేయాలని టిపిజెఏసి జిల్లా కో కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, రాష్ట్ర కోకన్వీనర్ మైస శ్రీనివాస్లు కోరారు. సోమవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన, గిరిజన జిల్లా అయిన ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రైల్వే మెగా డిపో ద్వారా ఉపాధి కలుగుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లాకు మంజూరైన రైల్వే మెయింటనెన్స్ డిపోను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పత్రికల ద్వారా తెలుస్తుందని, మహబూబాబాద్లోనే రైల్వే డిపో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జానీ, సోమ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం,డిసెంబర్ 1,(ప్రభాతవార్త)

స్థానిక సమరంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సంగెం మండలంలోని బాల్‌నాయక్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోతు తిరుపతి నాయక్,మండల నాయకులు బానోతు శ్రీనివాస్ నాయక్,బానోతు బాలు నాయకులతోపాటు 30 మంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులకు అధికార పార్టీ గుర్తులు లేకున్నా అభ్యర్థులు మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగానే పరిగణించబడుతారని ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలిచి తీరాలని అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాల్లో మెజారిటీ సాధించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు.గ్రామ పార్టీలో వర్గ విభేదాలు లేకుండా కులాల వారిగా చూడకుండా పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉండాలని గెలిచే వారితోనే నామినేషన్ వేయించాలని ఆయన అన్నారు.సీనియర్లు, జూనియర్లు అనే



భేదాభిప్రాయాలు లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని ప్రతి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయస్సు కోసం పార్టీ శ్రేయస్సు కోసం వార్డు మెంబర్లు, సర్పంచ్ స్థానాలను అధికంగా గెలిపించుకోవాలని ప్రతి నాయకుడు, కార్యకర్త, నాయకులు కష్టపడ్డా వారికి పార్టీ గుర్తింపు ఇస్తుందని ఎవరు నిరాశ చెందవద్దని రాబోయే భవిష్యత్తులో వారికి కూడా అవకాశం కల్పిస్తామని, స్థానిక సమరాన్ని ఒక సవాలుగా తీసుకొని ఐక్యతతో కలిసి గెలుపే లక్ష్యంగా కష్టపడి అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలిపించుకోవాలని ఆయన నాయకులకు,కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగామ రమేష్, ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరసింహ నాయక్, అచ్చ నాగరాజు, మండల నాయకులు కందకట్ల నరహరి, గుమ్మడి హరిబాబు, మెట్టుపల్లి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అధికారుల నిర్లక్ష్యం నామినేషన్ల తిరస్కరణ

### న్యాయం చేయాలని ఆర్డీవో కి అప్పీల్ చేసిన బాధితులు

తొర్రూరు డిసెంబర్ 01 (ప్రభాతవార్త)

అధికారుల నిర్లక్ష్యంతో నామినేషన్లు తిరస్కరించినట్లు బాధితులు దోమల అశోక్, రాపాక అశోక్ లు వాపోయారు సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని రాజుల కొత్తపల్లి, గ్రామపంచాయతీ 5వ వార్డుకు, సీతారాంపురం గ్రామపంచాయతీ రెండవ వార్డుకు ఈనెల 29న తార సింగ్ భావి (హనుమాన్ నగర్) నామినేషన్



కేంద్రంలో అధికారులు సూచించిన ఫారం వన్ ఎన్నిక నోటీసులో వార్డుల వారిగా సూచించిన రిజర్వేషన్ల ప్రకారం నామినేషన్లను గత నెల 29న దాఖలు చేసామన్నారు.ఇట్టి పత్రాలను ఆర్వో అధికారులు పరిశీలన చేయకుండా రసీదులను ఇవ్వడం జరిగిందని తెలిపారు గత నెల30వ తారీకు న స్క్రూట్ని లో దాఖలు చేసిన నామినేషన్లు తప్పని తెలుపుతూ మహిళకు బదులు పురుషులు వేశారని నామినేషన్లను తిరస్కరించాలని బాధితులు వాపోయారు ఇట్టి విషయంపై స్థానిక ఆర్డిఓ కి అప్పీల్ చేసామని వారు తెలిపారు నిర్లక్ష్యంతో సంబంధిత అధికారులు తప్పుడు సమాచారాన్ని నోటీస్ బోర్డుపై ఉంచడం వలనమా నామినేషన్లను తిరస్కరించారని కావున తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని 5వ,2వ, వార్డుల ఎన్నికలను నిలిపివేసి మాకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన ఆర్డిఓ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా బాధితులు ,అధికారులు న్యాయం చేయకపోతే హైకోర్టుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు బోలుగం చంద్రారెడ్డి రాజుల కొత్తపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు చీ నూరి మధుకర్. మాజీ ఎంపిటిసి వీర్య నాయక్ , మాజీ సర్పంచ్ వాల్యా నాయక్,నాయకులు తూళ్ళ నితిన్ వివేక్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి ఆలయంలో సామూహిక భిక్షలు ప్రారంభం..

### -దాతల సహకారంతో నిరాటంకంగా అన్నప్రసాద వితరణ

### -తొలిరోజు భిక్షకు మేకల రాజేందర్, పెద్ది అంజనేయులు దంపతుల సహకారం

### -సామూహిక భిక్షల్లో పాల్గొని దాతలు సహకరించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి..

కాటారం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)

కాటారం మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మ శాస్త అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం నుండి సామూహిక భిక్షలు ప్రారంభం అయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో డిసెంబర్ 1వ తేదీ నుండి జనవరి



15వ తేదీ వరకు మాలధారణ స్వాములకు ప్రతిరోజు భిక్ష పెట్టడం ఆనాయితీగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో ప్రతిరోజు భిక్షలు పెట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ పేర్కొంది. తొలిరోజు అయిన సోమవారం మేకల రాజేందర్ తన కుమారుడు ధ్రువ పుట్టినరోజు సందర్భంగా, అలాగే పెద్ది అంజనేయులు(రిటైడ్ ఎంపీడీఓ)లు ఇద్దరు కలిసి సంయుక్తంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక భిక్షలకు దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

## ఓర్వలేకనే దుష్ప్రచారం...

### -గెలిచేది బీఆర్ఎస్ నాయకుడే..

### -బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లేతకరి ఆనంద్

మహాదేవపూర్, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో తప్పుడు ధృవీకరణ పత్రాలతో వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి పోటీ చేస్తున్నారని బీసీ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు లేతకరి ఆనంద్ అన్నారు. 2014లో బీసీ రిజర్వేషన్‌లో ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచిన వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డికి పూర్తి మద్దతు ఇస్తూ గెలిపించిన బీసీ నాయకులే ప్రస్తుతం ఆయన ఓసి అని గుర్తుకొచ్చిందని అన్నారు. కాళేశ్వరం గ్రామానికి మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, ప్రజల్లో విశ్వసనీయత పెరగడం, ఆదరణ అభిమానం ఎక్కువ ఉండడంతో అతని గెలుపు ఖాయమని, కొంతమంది నాయకులు అతని విజయాన్ని ఆపడానికి, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు ఎన్ని చేసిన అతన్ని విజయాన్ని ఎవరు ఆపలేరని, అతనిని ప్రజల నుండి దూరం చేయలేరని ప్రకటనలో తెలిపారు.

## సెల్ ఫోన్ అప్పగింత..

మహాదేవపూర్, డిసెంబర్ 1, (ప్రభాతవార్త)

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద కాలసర్ప పూజలు నిర్వహిస్తున్న బేకుమట్ల గ్రామానికి చెందిన మమత అనే యువతి తన సెల్ ఫోన్ మర్చిపోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది సెల్ ఫోన్‌ను సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌కు అప్పగించారు. దీంతో వారు మమతకి సెల్‌ఫోన్‌ను అందించారు, సీనియర్ అసిస్టెంట్‌కు మమత కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థుల ర్యాలీ

సంగెం,డిసెంబర్ 1,(ప్రభాతవార్త)

సంగెం మండల పరిధిలోని తీగరాజు పల్లి గ్రామంలో అంతర్జాతీయ ఎయిడ్స్ నిరోధక దినోత్సవం సందర్భంగా తీగరాజుపల్లిలోని నో ట్రీ డైమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఎన్టీఆర్ చౌరస్తా నుండి గ్రామ వీధుల గుండా ఎయిడ్స్‌ను నివారిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం,ఎయిడ్స్ నివారణ కోసం తగు జాగ్రత్తలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎన్టీఆర్ జంక్షన్‌లో ఎయిడ్స్ నివారణ పై ఉపాధ్యాయులు ఎయిడ్స్ నివారణపై సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



## రెండవ రోజు ఊపందుకున్న నామినేషన్ లు...

### సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ లు 56. వార్డు సభ్యులకు 207 మంది నామినేషన్ ల దాఖలు.

చిట్యాల, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నామినేషన్ ల ప్రక్రియ మండలంలో కొనసాగుతుంది. రెండవ రోజైన సోమవారం నామినేషన్ ల ప్రక్రియ ఊపందుకున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలో 26 గ్రామపంచాయతీలకు గాను 8 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు 56 మంది, వాడు సభ్యులకు గాను 207 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. రాత్రి పొద్దుపోయే వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగడం విశేషం.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పిఆర్‌ఓగా డా. ఆదిరెడ్డి నియామకం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 (ప్రభాతవార్త) :**
కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల



అధికారిగా (పిఆర్ఓ) జర్నలిజం విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి ని తిరిగి నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సోమవారం తన ఛాంబర్‌లో అధికారిక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ డా.ఆదిరెడ్డి 2002 నుండి రెండు దఫాలుగా 23సంవత్సరాలు పౌర సంబంధాల అధికారిగా కళాశాల ప్రతిష్టను విశ్వవిద్యాలయ పరిధిలోనూ, సామాజిక వర్గాల్లోనూ సమర్థంగా విస్తరించారు. డాక్టర్ ఆదిరెడ్డిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, డాక్టర్ జితేందర్, హరికుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

## జాతీయ సెమినార్ బ్రోచర్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 (ప్రభాతవార్త) :**
కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 2026, ఫిబ్రవరి 16, 17 తేదీలలో సరళీకరణ అనంతరం భారతదేశంలో జనరంజక విధానాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్




నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా సెమినార్ బ్రోచర్‌ను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రాగడి మల్లికార్జునరెడ్డి, ఆచార్య బానోతు సురేశ్‌లాల్, ఆచార్య తాళ్లపల్లి మనోహర్, ఆచార్య కట్లరాజేందర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్యతో పాటు రాజనీతి శాస్త్ర విభాగపు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థికి అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 (ప్రభాతవార్త) :**
కాకతీయ విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) జాతీయ సేవా పథకం వాలంటీర్ నవంబర్ 22 నుంచి 28 మధ్య, గుజరాత్ లోని, అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ యూనివర్సిటీ లో నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు లో పాల్గొని, తెలంగాణా నృత్యరీతి పేరిణి, తెలంగాణా బాషా, కల్చర్‌లో ప్రతిభ చూపించి ప్రశంసా పత్రం పొందిన బి.టెక్ (మూడవ సంవత్సరం) ఐ.టి. విద్యార్థి పడమటింటి సాయి కుందన్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ డి.శైలజ, ఎం.సౌజన్య పాల్గొన్నారు.



## మేర్గు వంశస్తుల విహార యాత్ర

**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
కుటుంబాలు వేరుగా ఉన్నా ఒకే వంశానికి చెందిన వారంతా కలిసి విహారయాత్రకు తరలివెళ్లి తమ కుటుంబాల మధ్య ఉన్న సఖ్యతను చాటుకున్న సంఘటన గూడూరులో జరిగింది. గూడూరులో ఉన్న గౌడ కుటుంబాల్లో మేర్గు వంశస్తుల కుటుంబాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కుటుంబాల నుండి అన్ని తరాలకు చెందిన వారంతా కలిసి ప్రతి రెండేళ్లకొకసారి ఉమ్మడిగా విహారయాత్రలకు



వెళ్లడం కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తున్నది. ఈక్రమంలో ఈ సంవత్సరం కూడా ఆదివారం మేర్గు కుటుంబాలకు చెందిన సుమారు వంద మంది (చిన్న పిల్లలు మొదలు వృద్ధుల వరకు) మంగపేట సమీపంలో మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి పుణ్య క్షేత్రానికి తరలివెళ్లారు. అన్ని కుటుంబాల వారు ఈ యాత్రలో సరదాగా పాల్గొని సందడి చేసారు. ఆత్మీయానుబంధాలతో ఆనందంగా కలిసిపోయి తమ కష్టసుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. చెట్టాపట్టాలు వేసుకొని సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మేర్గు కుటుంబాలకు చెందిన వారు మాట్లాడుతూ కుటుంబం అంటే కేవలం రక్త సంబంధం కాదని, హృదయ సంబంధమని అన్నారు. ఇలాంటి యాత్రలు తమ కుటుంబాల తరతరాలకు మధుర స్మృతులుగా మిగిలిపోతాయన్నారు. నేటి యాంత్రిక జీవనంలో కుటుంబ వ్యవస్థ క్రమేపి అంతరిస్తున్న తరుణంలో ఇలా ఒకే వంశానికి చెందిన కుటుంబాలు ఒకటిగా కలిసే ప్రయత్నం చేయడం అరుదైన సంఘటనగా చెప్పుకోవచ్చు.

## హైస్కూల్‌లో ఎయిడ్స్ దినోత్సవం

**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గూడూరు జెడ్పీ బాలుర హైస్కూల్‌లో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన 8 నుండి 9 తరగతులకు చెందిన విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహించారు. వ్యాధి కారకాలు, వ్యాపించే మార్గాలు, నివారణ, అప్రమత్తతల గురించి వివరించారు. ఎయిడ్స్‌కు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలియజెప్పారు. విద్యార్థులు సమాజంలోని చెడు అంశాల పట్ల ఆకర్షితులు కావద్దని ఉద్బోధించారు. విద్యార్థులతో ఎయిడ్స్ సింబల్ వచ్చే విధంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మాజీ జెడ్పీటీసికి పలువురి పరామర్శ

**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
మాతృవియోగానికి గురైన గూడూరు మాజీ జెడ్పీటిసి ఎండి కాసింను వివిధ రాజకీయపార్టీల నాయకులతో పాటు బంధుమిత్రులు సోమవారం పరామర్శించారు. ఆయన తల్లి దౌలత్‌బీ అనారోగ్యంతో మహబూబాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. అదే రాత్రి ఆమె పార్థీవదేహాన్ని వారి స్వగ్రామమైన మండలంలోని మట్టెవాడ గ్రామానికి తరలించారు. కాగా సోమవారం మట్టెవాడకు తరలివెళ్లిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు, బంధుమిత్రులు దౌలత్‌బి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాసింతో పాటు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.






## కొబ్బరి కాయల వేలం 8 లక్షల 71 వేలకు దక్కించు కున్న మోనిక

**కొత్తగూడ డిసెంబర్ 01 (ప్రభాత వార్త) :**
గుండేడు మూలమ్మ జాతరలో జరిగిన కొబ్బరికాయల వేలం పాటలో



మహ్యాదాపురం గ్రామానికి చెందిన జనగాం మోనిక రమేష్ బాబు దక్కించు కున్నారు. గత సంవత్సరం రిక్షల 52 వేయిలు ఉన్న పాటను. ఈ సంవత్సరం 2025 2026 గాను. 8 లక్షల 71 వేయిలకు దక్కించుకున్నారు. ఈ పాట ఈవో శేషగిరి, ఇస్పెక్టర్ అనిల్ సమక్షం మరియు పూజారులు సిబ్బంది సమక్షంలో జరిగింది. వేలం పాట జనగాం రమేష్, వరుణ్ కుమార్, బుడికె చంద్రకాంత్ పూజారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
మండలానికి చెందిన అయ్యప్పస్వామి దీక్షా భక్తుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గూడూరులో నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి మూర్తిని తొలుత పల్లకిలో ఆ తర్వాత ఒక వాహనంపై ఉంచి స్థానిక సనాతన శివాలయం నుండి ఈ నగర సంకీర్తన



కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళ వాయిద్యాలు, స్వాములు, భక్తుల అయ్యప్ప నామ స్మరణతో మార్గ మధ్యలో ఉన్న ఆలయాలను దర్శించు కుంటూ పట్టణ ప్రధాన వీధుల గుండా బస్టాండ్ సెంటర్ వరకు నగర సంకీర్తను కొనసాగించారు. ఇంటింటికి భక్తులు మంగళహారతులు పట్టి స్వామిని దర్శించుకొని మొక్కుకున్నారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు మండల వ్యాప్తంగా తరలి వచ్చారు. ఈ నగర సంకీర్తనలో పలువురు గురు స్వాములు, వివిధ స్థాయిల దీక్షా స్వాములు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో యాదగిరి శ్రీలక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం నిర్వహించిన గిరిప్రదక్షిణ కార్యక్రమానికి కూడా గూడూరు నుండి అయ్యప్పస్వాములు తరలివెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి

### - ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవికిరణ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవికిరణ్ తెలిపారు. జనగామ మండలం శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్ సందర్శించి పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ వివరాలు, టీపోల్ ఎంట్రీ ప్రక్రియని పరిశీలించి ఎన్నికల విధులకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయా అని అధికారులను అబ్జర్వర్ అడిగి



తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంతకుముందు ఎలక్షన్ విధులు ఏమైనా నిర్వర్తించారా అని తెలుసుకొని నామినేషన్ ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా చూడాలన్నారు. రెండవ దశకి సంబంధించి నామినేషన్ కి చివరి తేదీ రేపే కాబట్టి గ్రామపంచాయతీల్లో నామినేషన్ మీద అవగాహన కల్పిస్తూ టామ్ టామ్ వేయించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు

## నామినేషన్ వేసే అభ్యర్థులు సమయపాలన పాటించాలి

### -జిల్లా కలెక్టర్ సత్య శారద

నల్లబెల్లి డిసెంబరు 01 ప్రభాతవార్త



స్థానిక సంస్థలైన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు.సోమవారం మండల కేంద్రంతో పాటు రేలకుంట నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.నామినేషన్లు వేసే అభ్యర్థులకు సంబంధించిన వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఇంటి పన్ను విద్యుత్ పన్ను బకాయి ఉన్న అభ్యర్థులు వెంటనే చెల్లించి నామినేషన్ వేయాలన్నారు.బ్యాంకు ఎకౌంటు విషయంలో స్థానికులు బ్యాంకు ద్వారా వచ్చే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడానని ఆమె స్థానికులకు తెలియజేశారు. బ్యాంకు ఎకౌంటు విషయంలో ఉపసంహరణ రోజు వరకైనా పాస్ పుస్తకాన్ని జిరాక్స్ కాపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేయాలన్నారు. నామినేషన్ల పర్వాన్ని పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు సహాయ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.వీరి వెంట జెడ్పీసీఈవో రామ్‌రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తాసిల్దార్ ముప్పుకృష్ణ, ఎంపీడీవో శుభానివాస్, ఎంపిఓరవి, ఎన్నికల ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు..

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సివిల్ సప్లై, ట్రాన్స్ పోర్ట్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, కోపరేటివ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అందుబాటులో ఉండడం లేదని, ట్యాబ్ ఎంట్రీ చేసి నివేదికలు అందించే విషయం ఆలస్యం అవుతోందని



ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు రిజిస్టర్లు లో నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షి ంచి రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఏ రోజు కారోజు కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఐరిస్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై అన్ని శాఖల నుండి ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద బోర్డు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలలో ట్యాబ్ ఎంట్రీ చేయాలని సెంటర్ల వారిగా, మండలాల వారిగా నివేదిక అందించాలని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షణకు పంపిస్తానని, అలసత్వం వహిస్తే కేంద్రాల ఇంచార్జీలను సస్పెండ్ చేస్తానని, అలాగే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమన్వయం ఉండాలని స్పష్టంచేశారు. అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, ఆర్టిఓ సంధాని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా నోడల్ అధికారులతో సమావేశం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ సిటీ డిసెంబర్ 1 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమించిన నోడల్ అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎం సి సి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి ఎం సి తదితరులకు కేటకేటాయించిన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని సూచించారు. మొదటి



విడత నామినేషన్లు పూర్తి స్క్రూటినీ జరుగుతుందని రెండో విడత నామినేషన్లు మొదలైనవని, ఎన్నికల ప్రక్రియ అంతయు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్లో నోడల్ పాయింట్లవారిగా కేటాయించిన సిబ్బంది కలెక్టరేట్లో వారి వారి ఎన్నికల విధులు నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్ కి అందించవలసిన రోజువారి నివేదికలు అందించాలని నోడల్ అధికారులకు సూచించారు. జిల్లాలో మూడు విడతలుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ మరియు వార్డ్ మెంబర్ల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ అంతయు డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిరంతరం సంసిద్ధంగా ఉంటూ ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు మరియు సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 130 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

### మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వ సభ్య సమావేశం

### పాల్గొన్న శాసన మండలి శాసనసభ్యులు కార్పొరేటర్లు

వరంగల్ సిటీ డిసెంబర్ 1 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ 39 అంశాలకు, 130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ సహజ కవి అందెశ్రీ తో పాటు మాజీ కౌన్సిలర్ భైరె సాంబయ్యలకు నివాళులు అర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాన్ వరదల వల్ల వరంగల్ మహా నగరపాలక సంస్థలోని కాలనీలకు వరద వల్ల దెబ్బతిన్న ఒక్కొక్క ఇంటికి 15,000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన



తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. నగర ప్రజలకు రోజు తాగునీటి సరఫరా, వ్యాపార వాణిజ్య కనెక్షన్లకు ప్రతిరోజు నీటి సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. మహా నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి 66 డివిజన్లలో ఇళ్ల వద్దనే తడి పొడి చెత్తను వేరు చేసేందుకు 198 మంది వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నాం. కౌన్సిల్ లో దిన్ని లాంచనంగా ప్రారంభించాం. శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండో అతి పెద్ద నగరం గా వరంగల్ కు ప్రాధాన్యం ఇచ్చి ఇతోధికం గా నిధులు మంజూరు చేస్తున్నారని అధికారుల తీరు బాగాలేదని విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం బాధాకరం.అని తమ పని తీరులో మార్పు రావాలని, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి లేఖలు రాస్తే స్పందన కరువైందని, సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న తనకు ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ కు సంబంధించి గత 10 సం.లకు ప్రస్తుత 2 సం.లలో జరిగిన అభివృద్ధి గమనించాలన్నారు. వరద బాధితులకు ఇంటికి 15 వేలు సోమవారం నుండి అట్టి డబ్బు అకౌంట్ లో జమ అవుతాయని తెలిపారు. ఎయిర్పోర్ట్ కు సైతం భూసేకరణ పూర్తి కావడం జరిగిందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా డి పి ఆర్ సిద్ధం అయ్యి త్వరలో టెండర్ దశకు వెళ్లనుందని స్వల్ప కాలం లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు కానున్నాయని అన్నారు. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్ ఓనర్ లకు నోటీసులు ఇచ్చి నీరు నిలవకుండా చూడాలని, తద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని,రాష్ట్ర ప్రభుత్వం రోడ్లను అభివృద్ధి చేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి తీసుకురావడం జరిగిందని వారికి వరంగల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు బల్దియా ఇంజనీరింగ్ శానిటేషన్ హార్టికల్చర్ టౌన్ ప్లానింగ్ విపత్తు ప్రతిస్పందన విభాగ ఉన్నతాధికారులతో పాటు ఎస్ పి డి సి ఎల్, పబ్లిక్ హెల్త్ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.